APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 69 | జూలై 31 శుక్రవారం | 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## గూగుల్‌ను అధిగమించిన మైక్రోసాఫ్ట్..

మైక్రోసాఫ్ట్ మరోసారి అంచనాలను మించి ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. 2026 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో కంపెనీ 90 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8.6 లక్షల కోట్లు) ఆదాయం నమోదు చేసింది. క్లౌడ్, కృత్రిమ మేధ సేవలే ప్రధాన వృద్ధి ఇంజిన్‌గా నిలిచాయి. ముఖ్యంగా అజూర్ క్లౌడ్ సేవల ఆదాయం 43 శాతం పెరిగింది. క్లౌడ్ వ్యాపారంలో గూగుల్‌ను మైక్రోసాఫ్ట్ వెనక్కి నెట్టిందని కంపెనీ వెల్లడించింది. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది చివర్లో ఏఐ ఆధారిత 'కో పైలెట్ సూపర్ యాప్'ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ సూపర్ యాప్ ద్వారా చాట్, కోడింగ్, కార్యాలయ సహకార టూల్స్, ఆటోమేటెడ్ ఏఐ ఏజెంట్లు వంటి అనేక సేవలను ఒకే వేదికపై అందించనున్నారు. వినియోగదారులతో పాటు వ్యాపార సంస్థల అవసరాలను కూడా తీర్చేలా ఈ యాప్‌ను రూపొందిస్తున్నట్లు చెప్పారు

## బాంకీపూర్ ఉపఎన్నికకు ముందు హైడ్రామా..

ప్రశాంత్ కిశోర్ తన అనుచరులతో కలిసి పట్నాలోని జక్కన్‌పూర్ పోలీస్ స్టేషన్ వద్ద రాత్రంతా నిరసన చేపట్టారు. అదుపులోకి తీసుకున్న కార్యకర్తలను ఎక్కడ ఉంచారో పోలీసులు చెప్పడం లేదని ఆయన ఆరోపించారు. ఒక పోలీస్ స్టేషన్ నుంచి మరో పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నారని, అధికారిక అరెస్ట్ నమోదు కూడా చేయలేదని తెలిపారు. పోలీస్ స్టేషన్ వెలుపల ప్రశాంత్ కిశోర్, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది స్టేషన్ హౌస్ ఆఫీసర్ (SHO) తమపై బెదిరింపులకు పాల్పడ్డారని కిశోర్ ఆరోపించారు (దీఘ్యుత్తి వత్రీవల్లిశీఱ 2026). తన కార్యకర్తలకు ఏదైనా జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బీజేపీ మాత్రం ఈ ఆరోపణలపై అధికారికంగా స్పందించలేదు. కాగా, బాంకీపూర్ ఉపఎన్నిక అధికార బీజేపీకి ప్రతిష్ఠాత్మకంగా మారింది. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నవీన్ రాజీనామాతో ఈ స్థానం ఖాళీ అయింది. దీంతో ఈ ఉపఎన్నికపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## 8 ఏళ్ల బాలుడి ఏఐ టాలెంట్



న్యూఢిల్లీ: స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), వాయిస్ అసిస్టెంట్లు మధ్య పెరిగే జెన్ అల్ఫాతరం టాలెంట్‌కు అసలైన ప్రతిరూపం ఆ బాలుడు. ఎలక్ట్రానిక్ పరికరాలతోనో, బొమ్మలతోనే ఆడుకునే వయసులో తానే ఏఐతో సరికొత్త పరికరాలను ఆవిష్కరిస్తూ టెక్ ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నాడు. 8 ఏళ్ల వయసులోనే హైదరాబాద్‌కు చెందిన లక్ష్వీర్‌రావు అనే బాలుడు ఏఐతో కొత్త కథలు రాసి, వినిపించి, చిత్రాలతో చూపించే ఓ అద్భుతమైన పరికరాన్ని అతి తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేశాడు. ఇంటర్నెట్ అవసరం లేని, పూర్తిగా ఆఫ్‌లైన్‌లో వినియోగించుకునే ఆ వాయిస్ కంట్రోల్డ్ ఏఐ స్టోరీ టెల్లింగ్ పరికరాన్ని కేవలం రూ. 760 విలువైన మైక్రోకంట్రోలర్‌తో తయారు చేశాడు. తన తండ్రి కెప్టెన్ వెంకట్ సహకారంతో స్థాపించిన ప్రాజెక్ట్స్ బైలక్షి సంస్థకు సహ వ్యవస్థాపకుడిగా ఉన్న ఆ బాలుడు.. ఎస్3 మైక్రో కంట్రోలర్, ఐఎన్‌ఎంపీ441 మైక్రోఫోన్, ఐ2ఎస్ స్పీకర్, మ్యాక్స్98357ఏ యాంప్లిఫయర్ వినియోగించి ఆ కథలు చెప్పే పరికరాన్ని సృష్టించాడు. ప్రస్తుతానికి ఆన్‌లైన్ ద్వారా చదువుకుంటూ ఇలాంటి ప్రాజెక్టులను తయారు చేస్తున్నాడు. ఓపెన్ సోర్స్ ఏఐ మోడల్స్‌ను, తక్కువ ధరకు లభించే హార్డ్‌వేర్‌ను అనుసంధానించడానికి ఏఐ అప్లికేషన్స్‌ను ఎలా అభివృద్ధి చేయవచ్చో ఆ బాలుడి ప్రాజెక్ట్ నిరూపించింది.

## బస్సు డ్రైవర్ ఇంట్లో రూ.28 కోట్ల నగదు..



పశ్చిమ బెంగాల్‌లోని ఓ మాజీ డ్రైవర్ ఇంట్లో పెద్దఎత్తున నగదు, బంగారం బయటపడటం తీవ్ర దుమారం రేపుతోంది. బీర్‌భూమ్ జిల్లాలో మీనార్ మొండల్ అనే విశ్రాంత బస్సు డ్రైవర్ నివాసంలో పోలీసులు నిర్వహించిన సోదాల్లో ఇప్పటివరకు సుమారు రూ.28 కోట్ల నగదు, 15 కిలోల పసిడి స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు వెల్లడించారు. నోట్ల కట్టలు భారీగా ఉండటంతో.. వాటిని లెక్కించే క్రమంలో 5 కౌంటింగ్ మెషీన్లు విఫలమైనట్టు తెలుస్తోంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. తులు మొండల్ అనే శిలల వ్యాపారికి మీనార్ మొండల్ బంధువు. తులు మొండల్.. తృణమూల్ కాంగ్రెస్ మాజీ నేత అనుబ్రత మొండల్‌కు సన్నిహితుడు. ఈ నేపథ్యంలో వీరు అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో సోదాలు నిర్వహించగా.. తొలుత రూ.5.5 కోట్ల నగదు, 15 కిలోల బంగారం లభించాయి. ఆ తర్వాత తనిఖీలు కొనసాగించడంతో నగదు మొత్తం సుమారు రూ.28 కోట్లకు చేరింది. ఈ ఘటనపై మీనార్ మొండల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో ఈ నగదు, బంగారం తులు మొండల్‌కు చెందినదని, అక్రమ కార్యకలాపాలు నిర్వహించి పొందిన సొమ్ముగా పేర్కొన్నట్లు సమాచారం. అయితే దీనిపై అధికారులు ఇంకా ఎలాంటి అధికారిక వివరాలూ వెల్లడించలేదు. అక్రమ ఆర్థిక లావాదేవీలు, ఇసుక-రాతి మాఫియా కార్యకలాపాలతో ఈ వ్యవహారానికి సంబంధాలున్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. రాష్ట్ర రవాణా శాఖ ఉద్యోగిగా పనిచేసిన మీనార్ మొండల్.. పదవీ విరమణ పొందాక వ్యాపార రంగంలోకి అడుగుపెట్టినట్టు దర్యాప్తులో వెల్లడైంది. అయితే.. ఇంత భారీగా ఆస్తులు ఎలా కూడబెట్టాడనే అంశంపై అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై రాజకీయంగానూ తీవ్ర విమర్శలు వ్యక్తమవుతుండగా.. టీఎంసీ వర్గాలు పరస్పర ఆరోపణలకు దిగాయి. నిందితులకు కొందరు పేరున్న నాయకులతో సంబంధాలున్నాయంటూ పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి, అక్రమ సంపద వెనకున్న వారందరినీ చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## హిందుత్వం అంటే మతం కాదు జీవన విధానం: వెంకయ్యనాయుడు

కృష్ణా జిల్లా : హిందుత్వం అంటే మతం కాదని.. జీవన విధానమని భారతదేశ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. దేశభక్తి సమాజ ఐక్యత లోపిస్తే దేశం వెనకపడుతుందని పేర్కొన్నారు. గురువారం కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో 'కర్మవీరులారా కదిలి రండి' గీతం ఆవిష్కరణ, విద్యార్థులతో మాట - మంతిలో పాల్గొని వెంకయ్యనాయుడు ప్రసంగించారు. మంచి గీతాలు వినాలని, తద్వారా స్ఫూర్తిని పొందాలని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. వందేమాతరం గీతం మనందరికీ సమాధానమని తెలిపారు. అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని సూచించారు. శక్తివంతమైన భారత్ కావాలంటే యువతి, యువకుల పాత్రే కీలకమని ఉద్ఘాటించారు. మొబైల్ ఫోన్, యూట్యూబ్‌లపై యువత ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని చెప్పుకొచ్చారు.

## ఏపీలో ఉద్యోగుల జీతాలపై ఆర్థిక శాఖ కీలక ఆదేశాలు..!



ఏపీలో ఉద్యోగుల జీతాల చెల్లింపు విషయంలో ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పలు చోట్ల ఉద్యోగులకు సకాలంలో ఒకటో తేదీన జీతాలు జమ కావడం లేదనే ఫిర్యాదుల నేపథ్యంలో ఆర్థికశాఖ ఇతర అన్ని శాఖలకూ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగుల జీతాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తమకు సహకరించాలని ప్రభుత్వ విభాగాలను ఆర్థికశాఖ ఆదేశాలిచ్చింది. రాష్ట్రంలో అన్ని కార్యాలయాలు జీతాల బిల్లులను వెంటనే IFMS వెబ్ సైట్ లో అప్‌డేట్ చేయాలని ఆర్థికశాఖ ఆదేశించింది. జీతాల బిల్లులు సమయానికి అప్‌డేట్ చేయకపోతే సంబంధిత డీడీవోపై చర్యలు తీసుకోవాలని శాఖాధిపతులకు సూచించింది. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3,900 మంది ఉద్యోగుల ఆధార్ వివరాలు IFMSలో అప్‌డేట్ కాలేదని గుర్తించారు. వీరిలో సుమారు 1,900 మంది ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారని తేలింది. ఆధార్ అప్‌డేట్ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు సచివాలయంలోని ఆర్థికశాఖను సంప్రదించాలని కోరుతోంది. గతంలో డిప్యుటేషన్‌లో పనిచేసి బదిలీపై కొత్తచోట చేరిన ఉద్యోగులకు కూడా ఆధార్ అప్‌డేట్ సమస్యలు ఎదురవుతున్నట్లు గుర్తించారు. అలాగే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల సేవా కాలాన్ని కూడా ఈ నెల కూడా పొడిగించినట్లు ఆర్థికశాఖ తెలిపింది. కాబట్టి అన్ని శాఖలు వారి జీతాల బిల్లులను వెంటనే పంపించాలని మరోసారి కోరింది. కేంద్ర ప్రాయోజిత పథకాలలో పనిచేస్తున్న దాదాపు లక్ష మంది ఉద్యోగుల జీతాలకు అవసరమైన నిధులను కేంద్రం నుంచి విడుదల చేయించుకునే బాధ్యత శాఖాధిపతులదే అని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ప్రక్రియకు ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శి గౌరవ్ ఉప్పల్‌ను రాష్ట్ర నోడల్ అధికారిగా నియమించింది. జీతాల బిల్లులు పెండింగ్‌లో ఉంటే ముందే ఆర్థికశాఖకు తెలియజేయాలని శాఖాధిపతులను ఆదేశించారు. జూలై 30లోపు ఏ ఉద్యోగి జీతాల బిల్లు పంపకపోతే దానికి పూర్తి బాధ్యత సంబంధిత డీడీవోదే అని ఆర్థికశాఖ హెచ్చరించింది. దీంతో అనేక మంది డీడీవోలు ఇప్పటికే సచివాల యానికి వెళ్లి సాంకేతిక సమస్యలను పరిష్కరించుకుంటున్నారు.

## దొందూ దొందే.. కంగనా వర్సెస్ సౌరవ్ దాస్



పోరు చేసే వారు పొరపాట్లు చేయకూడదు. ఉన్నత లక్ష్యం కోసం పని చేసే వేళలో.. ఇబ్బందులు ఎదురవుతాయి. కఠిన సవాళ్లకు సమాధానం చెప్పాల్సి వస్తుంది. దూషణలు.. వ్యక్తిగతంగా లక్ష్యం చేసుకోవటం మామూలే. మిగిలిన రంగాల్లో ఎలా ఉన్నా రాజకీయ రంగంలో ఈ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుంది. కోట్లాది మందిని కదిలించే సత్తా ఉన్నోళ్లు.. మరింత సహనంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఒకరు స్థాయి మరిచి మాట్లాడితే.. కంటికి కన్ను.. పంటికి పన్ను అన్నట్లుగా స్పందిస్తే ప్రయోజనం ఏముంది? అప్పుడు దొందూ దొందే అవుతారు కదా? ఈ విషయాన్ని సీపీజే పరతినిధి సౌరవ్ దాస్ మిస్ అయినట్లుగా కనిపిస్తోంది. తాము చేసిన పోరుకు పుష్కరానికి పైనే తిరుగులేని అధికార కేంద్రంగా ఉన్న మోడీ సర్కారుకు చెమటలు పట్టించిన సందర్భంలో.. ఎదురయ్యే విమర్శలు తీవ్రంగానూ.. పరుషంగానూ ఉంటాయి. అలాంటి వాటిని స్ఫూర్తిగా తీసుకొని.. తనను టార్గెట్ చేసే వారిని ఇరుకున పడేలా చేయటంలోనే అసలైన తెలివిగా చెప్పాలి. తాజారాజకీయాలు ఈ విషయంలో సౌరవ్ దాస్ తడబడ్డాడు. తన మీద నోరు పారేసుకున్న ప్రముఖ సినీ నటి కం బీజేపీ ఎంపీకి కౌంటర్ ఇచ్చే క్రమంలో సంబంధం లేని మూడో వ్యక్తి ప్రస్తావన తీసుకొచ్చి.. కంగనాను ఇరుకున పడేయాలని భావించినట్లుగా కనిపిస్తుంది.ఇప్పుడు అదే.. అతడికి ఇబ్బందిగా మారటమే కాదు.. అతడి స్థాయిని తగ్గించేలా చేసిందన్న మాట వినిపిస్తోంది. నీట్ పోటీ పరీక్షా పత్రం లీకేజీ ఉదంతంలో ఆ శాఖను చూసే కేంద్ర మంత్రిని రాజీనామా చేయాలని డిమాండ్ చేయటం.. చివరకు చేపట్టిన ఆందోళన సూపర్ హిట్ కావటమే కాదు.. కేంద్రం దిగి వచ్చి సదరు కేంద్రమంత్రి రాజీనామా చేయాల్సి వచ్చింది. దీంతో మోడీ సర్కారు మెడలు వంచిన వైనం ఇప్పుడు సంచలనంగా మారింది. దీంతో కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధి సౌరవ్ దాస్ మీద బీజేపీ ఎంపీకంగనా రౌనత్ తీవ్ర విమర్శలు చేశారు. సీజేపీ నిర్వహించిన నిరసనలు.. ఆ సందర్భంగా జెన్ జీ నిరసనకారుల వీడియోలు చూస్తుంటే తనకు అసహ్యం వేస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. అంతేకాదు.. వారి భాష.. ప్రవర్తన తనను బాధించాయని పేర్కొన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. తన స్పందనను తెలియజేసే క్రమంలో ఆమె మాట్లాడిన మాటలు.. వాడిన పదాలు అభ్యంతరకరంగా ఉండటమే కాదు విమర్శలకు తెర తీశాయి. సీజేపీ నిర్వహించిన ఆందోళనల్లో పాల్గొని.. దూకుడుగా దూషణలకు దిగిన వారిని ఉద్దేశించి ఆమె నోరు పారేసుకున్నారు. ఒక క్రమంలో ఇలాంటి వాళ్లను ఎలా కంటారో అంటూ చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. కంగనా రౌనత్ అహంకారాన్ని పలువురు తప్పు పట్టారు. ఒక ఎంపీగా ఉంటూ ఈ మాటలేంటి? అంటూ మండిపడినోళ్లు లేకపోలేదు. ఈ నేపథ్యంలో స్పందించిన సీజేపీ ముఖ్యుడు సౌరవ్ దాస్ స్పందిస్తూ.. "ఆమెను సొంత పార్టీ నేతలే సీరియస్ గా తీసుకోవటం లేదు. ప్రజా జీవితంలో ఉన్న ఒక ఎంపీ యువతపై ఇలాంటి వ్యాఖ్యలు చేయటం సరికాదు. జెన్ జీ దేశంలో మార్పు కోసం పోరాడుతోంది. వారి గొంతును తక్కువ చేసి చూడకూడదు" అంటూ చేసిన వ్యాఖ్యలు తగిన రీతిలో ఉన్న పరిస్థితి.ూశ్రీంశీ =ముఁస - భోగాపురం ఎయిర్ పోర్టుకు తక్కువ ఖర్చుతో ఎలా చేరుకోవచ్చు? దీనిపై కంగనా రౌనత్ స్పందించారు. ఒక మీడియా సంస్థకు సౌరవ్ ఇచ్చిన ఇంటర్వ్యూ వీడియోను తన ఇన్ స్టాలో షేర్ చేసిన ఆమె విమర్శలు గుప్పించారు. సౌరవ్ గురించి మాట్లాడుతూ.. అతడి గురించి తాను గూగుల్ లో వెతికానని.. అతడి వయసు 28 ఏళ్లుగా తాను తెలుసుకున్నట్లు చెప్పారు. అంతేకాదు.. అతనో పనికిమాలిన వ్యక్తి అని అర్థమైందని పేర్కొన్నారు. అక్కడితో ఆగని ఆమె.. తాను ఆ వయసులో ఉన్న వేళలో రెండు జాతీయ అవార్డుల్ని అందుకున్నట్లుగా తెలుపుతూ.. "ముందు ఏదైనా నైపుణ్యం నేర్చుకోవటం ప్రారంభించు. నటిగా.. నిర్మాతగా..రచయిత్రిగా.. వ్యాపారవేత్తగా ఎన్నో రంగాల్లో పని చేశా" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలపై సౌరవ్ స్పందించారు. తాను మొదట్నించి ఫాలో అవుతున్న పద్దతినే తాజా విమర్శలకు సమాధానంగా చెబితే సౌరవ్ దే పైచేయిగా ఉండేది. అతను మరింత మందికి కొత్త స్ఫూర్తి అయ్యేవాడు. కానీ.. రాజకీయ సంవాదాల మీద అవగాహన తగినంతగా లేకపోవటం కావొచ్చు.. భావోద్వేగాలకు గురయ్యేలా విమర్శలు సంధించే వారికి తగినట్లుగా.. సెటెల్డ్ గా స్పందించే విషయంలో తడబడ్డాడు. తనను ఉద్దేశించి కంగనా రౌనత్ కు తగిన రీతిలో విమర్శలు చేయాలని డిసైడ్ అయిన అతను అవసరం లేని అంశాన్ని ప్రస్తావించి నోరు జారాడన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజారాజకీయాలు ఒక అంశం మీద ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరుగుతున్నప్పుడు.. సంబంధం లేని మూడో వ్యక్తిని లాగకూడదు. అది కూడా.. ఈ మొత్తం ఎపిసోడ్ తో అస్సలు సంబంధం లేని వ్యక్తి.. తన మానాన తాను ఉండే వారిని ఉద్దేశించి.. వారి ఇమేజ్ డ్యామేజ్ అయ్యేలా వ్యాఖ్యలు చేయకూడదు. కానీ.. సౌరవ్ మాత్రం ఆ పనిని వ్యంగ్య రూపంలో చేసేశాడు. కంగనాకు కౌంటర్ ఇచ్చే క్రమంలో సినీ హీరో హృతిక్ రోషన్ ప్రస్తావనను తీసుకొచ్చాడు. దీంతో ఇప్పుడు ఈ ఇష్యూ మరింత ముదిరిన పరిస్థితి. తనను తన స్నేహితులు యువ హృతిక్ రోషన్ లా కనిపిస్తానని చెబుతుంటారని.. అయితే కంగనా మాత్రం తనపై తీవ్రంగా స్పందిస్తున్నట్లుగా వ్యంగ్య వ్యాఖ్యలు చేసి.. ఎక్కడో మండేలా చేశారు. దీంతో గతంలో కంగనా - హృతిక్ రోషన్ మధ్య ఉన్న వివాదం తెర మీదకు వచ్చింది. 2016లో ఒక ఇంటర్వ్యూలో బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ ను ఉద్దేశించి కంగనా సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య ప్రేమ సంబంధం ఉందన్నట్లుగా ఆమె పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల్ని హృతిక్ రోషన్ ఖండించారు. దీంతో.. ఇద్దరి మధ్య కాస్తంత పంచాయితీ జరిగి.. ఒకరికొకరు ఇద్దరూ లీగల్ నోటీసులు పంపుకునే వరకు విషయం వెళ్లింది. తమ మధ్య సంబంధం ఉందని కంగనా చెబితే.. అలాంటి సంబంధం ఎప్పుడూ లేదని హృతిక్ రోషన్ స్పష్టం చేశారు. ఆ వివాదం అలా ఉండిపోయింది. తాజాగా సౌరవ్ ఇప్పుడు అదే పాయింట్ ను తనదైన శైలిలో టచ్ చేసి.. కంగనా మీద మాటల దాడిని పెంచాడు. ఇక్కడ అభ్యంతరం ఏమంటే.. కంగనా తనకు మధ్య జరుగుతున్న పంచాయితీకి సంబంధం లేని హృతిక్ ను లాగటమే. ఈ తీరును కొందరు తప్పు పడుతుంటే.. మరికొందరు కంగనాకు సరైనోడు తగిలాడన్న వ్యాఖ్యలు చేస్తున్నాడు. మిగిలిన సంగతులు ఎలా ఉన్నా.. ఒకరు సభ్యత మరిచి విమర్శలు గుప్పిస్తుంటే.. అదే స్థాయికి దిగకుండా కూడా సమాధానం చెప్పొచ్చన్న విషయాన్ని సౌరవ్ లాంటి యువకులు మిస్ కావటం అంత మంచిది కాదని మాత్రం చెప్పక తప్పదు.

## రాజ్యసభ ముందుకు యాంటీ పేపర్ లీక్ బిల్లు



దేశవ్యాప్తంగా అన్ని పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీలకు అడ్డుకట్ట వేసే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్(ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు-2026పై రాజ్యసభకు రానుంది. ఈ బిల్లును ఇప్పటికే లోక్‌సభ ఆమోదించగా.. గురువారం ఎగువసభలో దీనిపై సుదీర్ఘ చర్చ జరగనుంది. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించడం, ప్రశ్నపత్రాల లీకేజీలు, మోసపూరిత చర్యలు, ఇతర అక్రమాలకు పాల్పడే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునేలా ఈ బిల్లును రూపొందించారు. ఇటీవలి కాలంలో దేశంలోని పలు పరీక్షల్లో చోటుచేసుకున్న అవకతవకల నేపథ్యంలో పరీక్షా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని కేంద్రం చెబుతోంది.

## తమిళనాడు పాఠశాలల్లో వారానికి ఒకసారి చికెన్ బిర్యానీ




తమిళనాడులో మధ్యాహ్న భోజన పథకం కాలక్రమేణా అనేక మార్పులు చూసిందని మంత్రి రాజ్‌మోహన్ గుర్తుచేశారు. జస్టిస్ పార్టీ కాలంలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని కామరాజ్ విస్తరించారని, కరుణానిధి గుడ్లను ప్రవేశపెట్టారని తెలిపారు. ఇక, ఎంజీఆర్, జయలలిత మరిన్ని పోషకాహార అంశాలను జోడించారని చెప్పారు. అదే తరహాలో విద్యార్థులకు వారానికి ఒకసారి చికెన్ బిర్యానీ అందించాలని తాను ప్రతిపాదించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కో విద్యార్థి భోజనానికి సుమారు రూ.15 ఖర్చు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు . ఉదయం అల్పాహార పథకంలో ప్రస్తుతం ఇస్తున్న ఉప్మా వంటి పదార్థాలకు బదులుగా మరింత పోషకవిలువలు, వైవిధ్యం ఉన్న ఆహారాన్ని అందించే దిశగా కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు చెప్పారు. కాగా, చికెన్ బిర్యానీని మిడ్-డే మీల్‌లో చేర్చడంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఆర్థిక భారం, అమలు విధానం, పోషకాహార ప్రమాణాలు, సరఫరా వ్యవస్థ వంటి అంశాలను సమీక్షించిన తర్వాతే ప్రభుత్వం నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

## భారత హాకీ జెర్సీ మార్పుపై వివాదం




వచ్చే నెల బెల్జియం, నెదర్లాండ్స్ వేదికలుగా జరగనున్న ఎఫ్ఐహెచ్ (FIH) పురుషుల, మహిళల హాకీ ప్రపంచకప్‌లకు సంబంధించి భారత జట్ల కొత్త జెర్సీల అంశం క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దశాబ్దాలుగా వస్తున్న సాంప్రదాయ నీలం రంగు స్థానంలో కాషాయం రంగు జెర్సీలను ఆవిష్కరించడంపై మాజీ కెప్టెన్ వీరేన్ రస్కిన్హాతో పాటు అభిమానుల నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే, ఈ వివాదంపై స్పందించిన హాకీ ఇండియా గురువారం (జులై 30) ఒక ప్రకటన విడుదల చేసింది. జెర్సీ మార్పు వెనుక ఉన్న సాంకేతిక కారణాలను స్పష్టం చేసింది. అంతర్జాతీయ హాకీ మ్యాచ్‌లు జరిగే బ్లూ సింథటిక్ (టర్ఫ్) మైదానాల్లో ఆటగాళ్లు నీలం రంగు దుస్తులు ధరించడం వల్ల దృశ్యం సరిగా ఉండటం లేదని హాకీ ఇండియా తెలిపింది. మైదానం రంగు, కిట్ రంగు కలిసిపోవడం వల్ల ఆటగాళ్ల స్పష్టత లోపిస్తోందని మైదానంలో కోచ్‌లు, ఆటగాళ్లతో పాటు సహాయక బృందం నుంచి ఫీడ్‌బ్యాక్ వచ్చిందని పేర్కొంది. కేవలం ఆటగాళ్ల పనితీరును మెరుగుపరచడానికి, సాంకేతిక ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. అంతేకాకుండా, కాషాయ రంగు మన జాతీయ జెండాలోని మూడు రంగులలో ఒకటి కావడమే కాక, శౌర్యానికి ప్రతీకగా నిలుస్తుందని స్పష్టం చేసింది. గతంలో కూడా జట్టు జెర్సీ రంగులు మారిన దాఖలాలు ఉన్నాయని హాకీ ఇండియా ఈ సందర్భంగా గుర్తుచేసింది. 2014 ప్రపంచకప్‌లో భారత జట్టు పసుపు రంగు జెర్సీలో ఆడగా, 2018 ప్రపంచకప్‌లో స్కై బ్లూ విభిన్నమైన డిజైన్‌తో వచ్చిందని తెలిపింది. మరోవైపు, భారత మాజీ కెప్టెన్ వీరేన్ రస్కిన్హా తన పోస్ట్‌ను అనవసరంగా రాజకీయం చేస్తున్నారని కూడా విమర్శించాడు. 'జెర్సీ రంగు మార్పుపై చాలా అనవసరమైన రాజకీయ వ్యాఖ్యలు చూస్తున్నాను. నేను జోలికి వెళ్లాలనుకోవడం లేదు. హెచ్ఏకు చాలా వినమ్రంగా నా అభిప్రాయాలను తెలియజేశాను. ఫుట్‌బాల్‌కు అర్జెంటీనా ఎలాగో, హాకీకి భారతదేశం కూడా అంతే' అని వీరేన్ పేర్కొన్నాడు. మొత్తంగా హాకీ ఇండియా నుంచి క్లారిటీ రావడంతో ప్రస్తుతం ఈ జెర్సీ రగడకు తెరపడినట్లయింది.

# మూఢ నమ్మకాలకు స్వస్తి చెబుదాం

భక్తి ఉండొచ్చు. కాని మూఢభక్తి ఉండకూడదు. (తిరువన్నామలై) అరుణాచలంలో మోక్షమార్గం ద్వారా బయటకు వస్తే చనిపోయిన తరువాత సరాసరి స్వర్గానికి చేరుకుంటామనే భావనతో చాలా మంది ఈ మోక్షమార్గం ద్వారా వస్తుంటారు. చిన్న రెండు రాతి స్తంభాల మధ్య నుండి మనిషి అడ్డంగా రావడమే ఈ మోక్షమార్గం. ఈ మార్గం చాలా ఇరుకుగానే ఉంటుంది. బాగా సన్నగా వున్నవారు కొంచెం సన్నగా వున్నవారు ఒక మోస్తరుగా వున్నవారు చిన్నపిల్లలు ఈ మార్గం ద్వారా సులువుగా వచ్చే వీలుంటుంది. మధ్యస్థంగా వున్నవారు, కాస్త బొద్దుగా వున్నవారు శ్రమపడి రావచ్చు. కానీ కాస్త లావుగా వున్నవారు, ఊబకాయులు ఈ మార్గం గుండా రావడానికి సాహసం చేయకపోవడమే మంచిది. రెండు స్తంభాల మధ్య ఖాళీ ఎంత వుంది? అందులో నుంచి దూరి నేను బయటకు రాగలనా అని ఒక్కసారి ఆలోచించాలి. చనిపోయాక మోక్షం లభిస్తుందో లేదో తెలియదు కాని ఈ మోక్షమార్గం ద్వారా బయటకు వచ్చేందుకు ప్రయత్నించి, ఇటీవల ఒక వ్యక్తి ఊపిరాడక మరణించాడు. అదే మార్గం ద్వారా బయటకు వచ్చేందుకు ప్రయత్నించి ఒక మహిళ తీవ్ర ఇబ్బందులకు గురయ్యింది. ఇంతకు ముందు కూడా కొందరు భక్తులకు ఇటువంటి అనుభవాలు ఎదురయ్యాయి. అయినప్పటికీ మూఢ భక్తితో, మూఢ నమ్మకంతో ఇటువంటి ప్రయత్నాలను ఎవ్వరూ ఆపడం లేదు. దేవాలయం అధికారులు అక్కడ అంటే మోక్ష మార్గం వద్ద ఊబకాయలకు ప్రవేశం లేదు అనే బోర్డును పెట్టాలి. అంతేకాని అందరినీ ఆ మార్గం ద్వారా వచ్చేందుకు అనుమతించకూడదు. మనిషి ఒక మోస్తరు అంటే విజయవాడ కనకదుర్గమ్మ లడ్డును ఒకేసారి నోటిలో పెట్టుకునే ప్రయత్నం చేసి సాధించవచ్చు. కాని ఒకప్పటి (ఇప్పటి లడ్డూ సైజు తగ్గింది) తిరుమల వారి లడ్డును ఒకేసారి నోట్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తే ఆ లడ్డూ గొంతులో ఇరుక్కుని మనిషి ఊపిరాడక ఇబ్బందులు పడే అవకాశం ఉంది. అదే విధంగా ఈ రెండు చిన్న స్తంభాల మధ్య నుండి లావుగా వుండే వ్యక్తులు రావడం కూడా అంతే ప్రమాదకరం. పుణ్యం వస్తుందనే భ్రమలో ఇటువంటి ప్రయత్నాలు చేయకుండా వుంటే మంచిది. వచ్చే సంవత్సరం మన రాజమహేంద్రవరంలో జరుగబోయే 'గోదావరి పుష్కరాలను' పురస్కరించుకుని ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు తగు చర్యలు మన పాలకులు తీసుకోవాలి. ముఖ్యంగా ప్రజలందరూ పుష్కరాల రేవులోనే స్నానాలు చేయాలని, అదే ముహూర్తంలో స్నానాలు చేయాలని, సి.ఎం. చంద్రబాబు, పవన్ కళ్యాన్ స్నానాలు చేస్తున్న సమయంలో మనము చేయాలనో నియమాలు పెట్టుకోకుండా వుండాలి. రద్దీ పెరిగి తొక్కిసిలాట జరిగి ప్రాణాపాయ స్థితి కలగవచ్చు. గత అనుభవాలను స్ఫురణకు తెచ్చుకుని జాగరూకతతో ప్రజలు మెలగాలి. పుణ్యం మాట అటుంచి ప్రాణాలు మీదికి తెచ్చుకోవద్దు. తెలుగువారు మాత్రమే ఇటువంటి (మోక్షమార్గం ద్వారా లావు వ్యక్తులు రావడం) చేస్తుంటారని అంటున్నారు. ఒక వ్యక్తి చనిపోవడం, మరుసటి రోజే ఒక మహిళ ఆ రాత్రి స్తంభాల మధ్య ఇరుక్కోవడం ఇద్దరూ తెలుగు వారే కావడం కాకతీయమే అయినప్పటికీ మాట పడడం తెలుగువారి వంతైంది. తెలుగు, తమిళం, కన్నడ ఇలా భాషాభేదాలు పక్కన పెడితే ఎవరైనా కాస్త ఆలోచించి మూఢనమ్మకాలకు స్వస్తి చెప్పి ప్రవర్తిస్తే మంచిది.



- గొర్రెల సత్యవతి, సెల్: 9492387819

## రూ- 80,62,648/- విలువైన CMRF చెక్కులు అందజేత

### రాజానగరం ఎమ్మెల్యే బత్తుల..




కోరుకొండ జూలై 30 (జి ఎస్ బి వార్త ) : సంపూర్ణ ఆరోగ్యంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి ప్రత్యేక ధన్యవాదాలు.అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు పూర్తి భరోసా కల్పించే దిశగా రాజానగరం నియోజకవర్గంలో నూతన చరిత్ర సృష్టించబడింది. కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలోని శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ స్వగృహం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, మొత్తం 140 మంది బాధితులకు రూ. 80,62,648/ - విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మరియు జనసేన పార్టీ 'నా సేన కోసం నా వంతు' రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి విచ్చేసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో ఒక్కరోజులోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 140 మందికి ఆర్థిక సహాయం అందించడం చరిత్రలో నిలిచిపోయే విషయం. పేదరికం, అనారోగ్యం రెండూ ఒకేసారి వస్తే పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయి. అలాంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వం మీ వెంటే ఉందన్న భరోసా కల్పించడమే సీఎం సహాయ నిధి ముఖ్య ఉద్దేశం. సంపూర్ణ ఆరోగ్యంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే మన కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు నిరంతరం అండగా నిలుస్తున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ కి నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.

## గోకవరం డిపోలో పలు ఆర్టీసీ బస్సులు రద్దు

గోకవరం జులై 30 జి ఎస్ బి వార్త : భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా జరిగే బహిరంగ సభకు ప్రజలను తరలించేందుకు గోకవరం ఆర్టీసీ డిపో ప్రత్యేక బస్సులు కేటాయించినట్లుడిపో మేనేజర్ సుచ రిత మార్గ రేట్ తెలిపారు డిపో పరిధిలోని పలు బస్సు సర్వీసులనుజులై 31తేదీ ఆగస్టు ఒకటో తేదీల్లోతా కాలికంగా రద్దు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ విషయమే డిపో పరిధిలోని ప్రయాణికులు తమకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు



## ఏపీ పేపర్ మిల్ ఎన్నికల్లో జనసేన ఏఐటియుసి ఎఫ్ఐటియు యునైటెడ్ ఫ్రెంట్ విజయం

### మంచి అగ్రిమెంట్ చేస్తాం ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు



రాజమండ్రి జూలై 30( జి ఎస్ బి వార్త ) : ఆంధ్ర పేపర్ మిల్ కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు జనసేన ఏఐటియుసి ఎఫ్ఐటియు యూనిటెడ్ ఫ్రంట్ సంఘానికి 258 ఓట్లు వచ్చి విజయం సాధించిందిని మధు జిఏ రామారావు, నాయుడు, శ్రీనువాస్ ఆకుల సన్యాసి రావు లు తెలిపారు ఈ INTUC frount కి 228 ఓట్లు , టి ఎన్ టి యు సి కి 220 ఓట్లు రావడం జరిగింది ఇక విజయం అనంతరం పెద్ద ఎత్తున తీన్మార్ బాణ సంచులు కలిపి కార్మికులు సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ ఈ విజయం ప్రతి కార్మికులకు దక్కుతుందని కార్మికులందరికీ విప్లవ జేజేలు తెలియజేస్తున్నామని అన్నారు భవిష్యత్తులో మంచి అగ్రిమెంట్ చేస్తామని కార్మికులు న్యాయం చేస్తామని ఈ విజయంలో ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ జనసేన కేడియం ట్రేడ్ యూనియన్ నాయకులు ఆకుల సన్యాసిరావు నాయుడు ఎఫ్ఐటియు మూర్తి శ్రీనివాస్ ఏఐటియుసి నాయకులు జి ఏ రామారావు కృష్ణ సత్యనారాయణ భద్ర రావు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## వీరలంకపల్లి గ్రామంలో ఉద్యాన రైతులకు ఎల్-నినో ప్రభావ నివారణ చర్యలపై అవగాహన



గోకవరంజూలై 30 జి ఎస్ బి వార్త : గోకవరం మండలంలోని వీరలంకపల్లి గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో, పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రం సహకారంతో రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం ఉద్యాన శాఖ అధికారి శ్రీమతి రిణి నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్యాన పంటలపై ఎల్-నినో ప్రభావాన్ని తగ్గించేందుకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, వ్యవసాయ చెరువుల (ఫార్మ్ పాండ్స్) ఏర్పాటు, సూక్ష్మ సాగునీటి పద్ధతుల (మైక్రో ఇరిగేషన్) వినియోగం, వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు అవకాశాలు, కలుపు నివారణకు వీడ్ మ్యాట్ల వినియోగం, వర్షాకాలానికి ముందస్తుగా చేపట్టే డ్రై సోయింగ్ పద్ధతులు తదితర అంశాలపై రైతులకు సమగ్ర శిక్షణ అందించబడింది. ఈ కార్యక్రమానికి పండిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డా. గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు విలువైన సూచనలు అందించారు. అలాగే శాస్త్రవేత్తలు డా. పుష్ప, డా. ప్రవీణ్ పాల్గొని ఉద్యాన పంటల సాగులో అనుసరించాల్సిన ఆధునిక సాంకేతిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా, ఎస్సీ సబ్ ప్లాన్ కింద అర్హులైన షెడ్యూల్డ్ కులాల రైతులకు ఉచితంగా జీడిమామిడి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వాూూ, ఎనాూలు పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు. ఉద్యాన శాఖ రైతులు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించే డ్రిప్ వంటి సాంకేతిక పద్ధతులను అవలంబించి, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించుకుంటూ ఉద్యాన పంటల ద్వారా అధిక ఆదాయం పొందాలని శాస్త్రవేత్తలు సూచించారు

## తంటికొండ, గాదెలపాలెంలో ఘనంగా కంబాల కానుక వనితల వేడుక కార్యక్రమం.

### 1200 మంది మహిళలకు పట్టుచీరలు పంపిణీ చేసిన కంబాల ... తంటికొండలో రూ.2 లక్షలతో నిర్మించిన సత్సంగం భవనం, కాంపౌండ్ వాల్, షెడ్ ప్రారంభం..



గోకవరం జూలై 30, జి ఎస్ బి వార్త :గోకవరం మండలం తంటికొండ, గాదెలపాలెం గ్రామాలలో మంగళవారం రాత్రి నిర్వహించిన 'కంబాల కానుక వనితల వేడుక' పట్టుచీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత తంటికొండ గ్రామంలో కంబాల శ్రీనివాసరావు అందజేసిన రూ. 2 లక్షలు విరాళంతో సత్సంగం భవనం వద్ద నూతనంగా నిర్మించిన కాంపౌండ్ వాల్, షెడ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయనకు ఆయా గ్రామాల మహిళలు హారతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువత అభిమానులు ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. ఆయా గ్రామాలలోని ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి రెండు గ్రామాల మహిళల నుంచి విశేషా స్పందన లభించింది. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు తంటికొండ గ్రామంలో 850 మంది మహిళలకు, గాదెలపాలెం గ్రామంలో 350 మంది మహిళలకు ఉచితంగా పట్టుచీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, అభిమానులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట బీమాకు ఆగస్టు 15 తుది గడువు: కలెక్టర్



రాజమహేంద్రి జూలై 30 జి ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లాలో ఖరీఫ్ - 2026 సీజను సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంట బీమా పథకం కింద బీమా నమోదు కొనసాగుతోందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. వరికి ఎకరానికి రూ. 40,000 బీమా రక్షణకు రైతు ప్రీమియం రూ. 570 చెల్లించాలన్నారు. మినుములకు రూ. 20,000 రక్షణకు రూ. 300, అరటికి రూ. 60,000 రక్షణకు రూ. 3,000 చెల్లించాలని పేర్కొంటూ, వరి బీమా నమోదుకు ఆగస్టు 15 తుది గడువుగా వెల్లడించారు.

## తక్కువ ధరకు సన్న బియ్యం ఆగస్టు 1 నుంచి జిల్లాలో అమలు

### జేసీ అపూర్వ భరత్



కాకినాడ సిటీ జూలై 30 జి ఎస్ బి వార్త : బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలను నియంత్రించి పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందుబాటు ధరలో అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రామ్ (ఎంఐపీ)ను ఆగస్టు 1 నుంచి కాకినాడ జిల్లాలో అమలు చేయనున్నట్లు కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఐపీ కింద ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయిస్తామని తెలిపారు. సూపర్ ఫైన్ రైస్, స్టీమ్ (బీపీటీ) రైస్ కిలో రూ. 52, రా (బీపీటీ) రైస్ కిలో రూ. 50కు అందుబాటులో ఉంటాయని చెప్పారు. పంపిణీలో పారదర్శకత, సరుకు నాణ్యత, సరైన తూకాలు, నిర్ణీత ధరల అమలుపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని వెల్లడించారు. బియ్యం సేకరణ, రవాణా, పంపిణీ ప్రక్రియలను పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, రైస్ మిల్లర్లతో సమన్వయం చేస్తూ ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని రైతు బజార్లు, ప్రత్యేక విక్రయ కేంద్రాలకు అవసరమైన సన్న బియ్యాన్ని నిరంతరం సరఫరా చేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అధిక ధరలకు విక్రయించడం, నిల్వలను దుర్వినియోగం చేయడం, తూకాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజు విక్రయ కేంద్రాల వద్ద స్టాక్, అమ్మకాలు, వినియోగదారుల వివరాలను జిల్లా యంత్రాంగం పర్యవేక్షిస్తుందని, ప్రజలు ప్రభుత్వం గుర్తించిన అధికారిక విక్రయ కేంద్రాల నుంచే నిర్ణీత ధరలకు బియ్యం కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ కోరారు. సమావేశంలో డీఎస్‌వో (ఎఫ్ఏసీ) టి ప్రసన్న లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపై దుష్ప్రచారం రుజువు చేస్తే రాజీనామా చేస్తా

### ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ సవాల్




కాకినాడ (రూరల్) జూలై 30 జి ఎస్ బి వార్త : కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాకినాడ రూరల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు డీఎస్సీ నియామకాల వ్యవహారంలో ఎలాంటి తప్పు జరగలేదని, ఒకవేళ లొసుగులు గానీ, అక్రమాలు గానీ జరిగినట్లు వైసీపీ నాయకులు నిరూపిస్తే తాను తక్షణమే తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని బహిరంగ సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు నిందలు వేస్తున్నాయని మండిపడ్డారు.హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందిప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, ఇచ్చిన హామీల అమలుకు పూర్తిగా కట్టుబడి ఉందని ప్రభుత్వ ప్రతినిధి స్పష్టం చేశారు. ఒకవేళ పొరపాట్లు జరిగితే నైతిక బాధ్యత వహించడానికి ప్రభుత్వం ఎప్పుడూ వెనుకాడదని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి అంశాన్ని ప్రభుత్వం మర్చిపోలేదని, అయితే కేవలం భృతి ఇవ్వడం కంటే యువతకు విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించి, పరిశ్రమల స్థాపన ద్వారా యువత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకుచర్యలుతీసుకుంటున్నట్లు చెప్పారు. నిరుద్యోగ భృతితో పాటు వివిధ హామీలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరలోనే స్పష్టత ఇస్తారని వెల్లడించారు. సంక్షేమ పథకాలను మరింత విస్తరిస్తున్నామని, కొత్తగా అర్హత సాధించిన లబ్ధిదారులకు వచ్చే నెల నుండి గృహ సంబంధిత ప్రయోజనాలను అందించేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేరుస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

## జిఎస్ఎల్ మెడికల్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

రాజమహేంద్రవరం, **జూలై 30** : ది రాజమండ్రి సౌండ్ అండ్ లైటింగ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కుటుంబ సభ్యులకు గురువారం శ్రీ త్యాగరాజ నారాయణదాస సేవాసమితి ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు గుల్లిపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జిఎస్ఎల్ హాస్పిటల్ ఌ జి.ఎస్.ఎల్ క్యాన్సర్ హాస్పిటల్ సౌజన్యంతో ఈ వైద్య శిబిరం కొనసాగింది. ఈ వైద్య శిబిరాన్ని జిఎస్ఎల్ మెడికల్ కళాశాల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ తరుణ్ గోగినేని పర్యవేక్షణలో సౌండ్ అండ్ లైటింగ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కుటుంబ సభ్యులు వైద్య సేవలు పొందారు. జనరల్ మెడిసిన్ తో పాటు గుండె, ఊపిరితిత్తులు, గ్యాస్ట్రో, చెవి, ముక్కు, గొంతు, కన్ను, కాన్సర్, దంత వైద్య నిపుణులు ఈ శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా జిఎస్ఎల్ వైద్య బృందానికి అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బొట్ల సూర్యారావు, కార్యదర్శి పొట్నూరి వసంత కుమార్, కోశాధికారి బెవర రామారావు, కోన శ్యామ్, రాహుల్ ఆల్తి, వెంకటేశ్వరరావు,కే గోవింద్, కే శివ, ఎం ప్రకాష్ రావు, చినబాబు, అగస్టీన్ రాజు, నాగు తదితరులు వైద్య శిబిర ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# కనీస వేతనం 26 వేలు కోరుతూ ఉద్యోగులు, కార్మికుల ఆందోళన

**కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేసి, రెగ్యులర్ చేయాలని డిమాండ్**

**స్కూల్ ఆయాలు, పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని నినాదాలు**




కాకినాడ సిటీ జూలై 30 జి ఎస్ బి వార్త : ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేసి, రెగ్యులర్ చేయాలని నెలల తరబడి బకాయి పెట్టిన స్కూలు ఆయాల, పంచాయతీ కార్మికుల వేతనాలను తక్షణం చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి, రాజా సర్కిల్ వరకు ర్యాలీ చేసి జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ గారికి వినతి పత్రం అందించారు. 10 రోజుల్లో సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో యూనియన్ నాయకత్వానికి జాయింట్ సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని జేసీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 71 రకాల షెడ్యూల్ పరిశ్రమల్లో వేతనాలను సవరించి 15 ఏళ్లు గడుస్తుందని, 2026 లో కూడా 2011లో నిర్ణయించిన వేతనాలనే నేటికి చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్య కాలంలో నిత్యవసర సరుకుల ధరలు ప్రభుత్వ లెక్కల ప్రకారమే 300% పెరిగాయని, ఈ 15 ఏళ్లలో రాష్ట్రాన్ని పాలించిన ఏ రాజకీయ పార్టీ కూడా కనీస వేతనాలను సవరించకుండా, పెట్టుబడిదారుల లాభాల కోసమే పనిచేసాయని విమర్శించారు. పంజాబు, ఒరిస్సా, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను లక్షల మందిని రెగ్యులర్ చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎందుకు చేయరని ప్రశ్నించారు. తెలంగాణలో కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అన్ని ప్రభుత్వ డిపార్ట్మెంట్లలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల 8 గంటల పనిని 10:30 గంటలకు పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని కార్మికులు ఉద్యోగులు గుర్తుపెట్టుకోవాలన్నారు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ల ఫలితంగా పరిశ్రమల్లో అధికారుల తనిఖీలను నిలిపివేయడంతో యజమానులు లాభాల కోసం కార్మికుల భద్రత గాలికి వదిలేసారని దాని పర్యవసానమే పరిశ్రమల్లో ప్రమాదాలు పెరగడానికి కారణం అన్నారు. రాష్ట్రంలో కనీస వేతన సలహా మండలి రాజకీయ నిరుద్యోగులకు ఆశ్రయంగా మారిందని ఎద్దేవా చేశారు. జిల్లాలో వేగంగా విస్తరిస్తున్న ఆక్వా పరిశ్రమల్లో కార్మిక చట్టాల అమలు మాటలేదని, కనీస చట్టాలైన పిఎఫ్, ఈఎస్ఐ కూడా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికార యంత్రాంగం కలగజేసుకుని కార్మికులకు కనీస చట్టాలు అమలు జరిగేలా చర్యలు చేపట్టకపోతే మరిన్ని పోరాటాలకు సిఐటియు కార్మికులను సిద్ధంచేస్తామని హెచ్చరించారు. జిల్లాలో సెకండ్ ఏఎంఎం లుగా మిగిలిపోయిన 52 మందిని తక్షణం సచివాలయ ఏఎంఎం లుగా నియమించాలని కోరారు. కాకినాడ జిజిహెచ్ లో పనిచేసే శానిటేషన్, మెస్, సెక్యూరిటీ, ఆర్.ఎం.సి గార్డుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా, కాంట్రాక్టర్లు కార్మికచట్టలను గౌరవించి అమలుజరిగేలా జిల్లా కలెక్టర్ బాధ్యత తీసుకోవాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యత వహించే శాఖలో పంచాయతీ కార్మికులకు ఎప్పటికీ 6వేలు మాత్రమే వేతనాలు చెల్లించడం, అదికూడా నెలల తరబడి బకాయిలు పెట్టడం సిగ్గుచేటు అన్నారు. చివర్లో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ వందన సమర్పణచేసి కార్యక్రమాన్ని ముగించారు ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్స్ ఉద్యోగుల సంఘం నాయకులు సత్యనారాయణ, మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ నగర కార్యదర్శి వర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, రాష్ట్ర కోశాధికారి దుంపుల ప్రసాద్, జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయకుమార్, వాసు, లక్ష్మిప్రియ, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏడుకొండలు, సెక్యూరిటీ గార్డ్ సంఘం నాయకులు ధర్మా, భాగ్యాలక్ష్మీ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు సతీష్, స్కూల్ ఆయాల సంఘం నాయకురాలు సుజాత, రెండవ ఏఎన్ఎం సంఘం నాయకులు లోవమణి, పద్మజ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అప్పారావు, స్కూల్ నైట్ వాచ్మెన్ సంఘం నాయకులు వీర్రాజు, పోర్ట్ వర్కర్స్ యూనియన్ నాయకుకు కాశీ, సూర్యారావు, సూర్యనారాయణ, క్లాప్ డ్రైవర్ల సంఘం నాయకులు సంతోష్, కుమార్, ఈ కార్యక్రమానికి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రావతి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సత్తిరాజు మద్దతు తెలియజేశారు. సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు షేక్ పద్మ, నక్కెళ్ళ శ్రీను, కామేశ్వరి, టి.రాజా, మేడిశెట్టి వెంకటరమణ, పలివెల వీరబాబు, ఎల్ఐసి సత్యనారాయణ, కాళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## కాకినాడ జిల్లా లో ఆగస్టు 01ఎన్టీఆర్ భరోసా

**2.66 లక్షల మందికి రూ.116.72 కోట్ల పింఛను సొమ్ము ఇంటి వద్దే పంపిణీకి సిద్ధం - ఆగస్టు నెలలో 221 కొత్త స్పౌజ్ పింఛనులు మంజూరు..**



కాకినాడ, జూలై 30:(జిఎస్ బి వార్త) : 2026 ఆగస్టు నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సామాజిక భద్రత కింద జిల్లాలో ఎన్టీఆర్ భరోసా 2026 ఆగస్టు నెల 1వ తేదీ నాడు వయోవృద్ధులకు దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇతర పింఛనుదారులకు సొమ్ము పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 2026 ఆగస్టు నెలకు సంబంధించి కాకినాడ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 2,66,152 మందికి రూ.116.72 కోట్లు పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసామన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఆగస్టు నెల 01వ తేదీ శనివారం ఉదయం 6.30 గంటల నుంచే సచివాలయం సిబ్బంది పింఛనుదారులకు తమ ఇంటి వద్దనే సొమ్ము అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆగస్టు నెలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 221 స్పౌజ్ పింఛనులు మంజూరు చేసిందన్నారు. తొలి రోజే 100 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో మండలాల వారీగా పింఛనుదారుల వివరాలు..

1) గండేపల్లి మండలం 8190 మంది పింఛను దారులకు రూ.3.63 కోట్లు,
2) గొల్లప్రోలు మండలం 7455 మంది పింఛను దారులకు రూ.3.27 కోట్లు,
3) గొల్లప్రోలు (అర్బన్) 2794 మంది పింఛనుదారులకు రూ.1.21 కోట్లు,
4) జగ్గంపేట మండలం 11775 మంది పింఛను దారులకు రూ.5.26 కోట్లు,
5) కాజులూరు మండలం 9636 మంది పింఛను దారులకు రూ.4.2 కోట్లు,
6) కాకినాడ రూరల్ మండలం17961 మంది పింఛను దారులకు రూ.7.82 కోట్లు,
7) కాకినాడ (అర్బన్) 28674 మంది పింఛను దారులకు రూ.12.6 కోట్లు,
8) కరప మండలం 11023 మంది పింఛనుదారులకు రూ.4.81 కోట్లు,
9) కిర్లంపూడి మండలం 10794మంది పింఛనుదారులకు రూ.4.85 కోట్లు,
10) కోటనందూరు మండలం 7526 మంది పింఛనుదారులకు రూ.3.3 కోట్లు,
11) కొత్తపల్లి మండలం 12180 మంది పింఛను దారులకు రూ.5.21 కోట్లు,
12) పెదపూడి మండలం 10150 మంది పింఛను దారులకు రూ.4.36 కోట్లు,
13) పెద్దాపురం మండలం 11341మంది పింఛను దారులకు రూ.4.91 కోట్లు,
14) పెద్దాపురం (అర్బన్) 5905 మంది పింఛను దారులకు రూ.2.59 కోట్లు,
15) పిఠాపురం మండలం 10771మంది పింఛను దారులకు రూ.4.62 కోట్లు,
16) పిఠాపురం(అర్బన్) 5518 మంది పింఛను దారులకు రూ.2.41 కోట్లు,
17) ప్రతిపాడు మండలం 11267 మంది పింఛను దారులకు రూ.5 కోట్లు,
18) రౌతులపూడి మండలం 7769 మంది పింఛను దారులకు రూ.3.42 కోట్లు,
19) సామర్లకోట మండలం 11326మంది పింఛను దారులకు రూ.4.91 కోట్లు,
20) సామర్లకోట(అర్బన్) 6133 మంది పింఛను దారులకు రూ.2.7 కోట్లు,
21) శంఖవరం మండలం 7371మంది పింఛను దారులకు రూ.3.22 కోట్లు,
22) తాళ్ళరేవు మండలం 11205 మంది పింఛను దారులకు రూ.4.92 కోట్లు,
23) తొండంగి మండలం 12158 మంది పింఛను దారులకు రూ.5.39 కోట్లు,
24) తుని మండలం 11993 మంది పింఛను దారులకు రూ.5.31 కోట్లు,
25) తుని(అర్బన్)5163 మంది పింఛనుదారులకు రూ. 2.32 కోట్లు,
26) ఏలేశ్వరం మండలం 6485 మంది పింఛను దారులకు రూ.2.89 కోట్లు,
27) ఏలేశ్వరం (అర్బన్) మంది 3589 పింఛను దారులకు రూ.1.58 కోట్లు,

జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,66,152 పింఛను దారులకురూ.116.72కోట్లు ఆగస్టు 1న పంపిణీ చేయనున్న జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ సకాలంలో పూర్తి చేసేలా అధికారులు.. కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పింఛన్ల పంపిణీ విజయ వంతం గా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## రోటరీ గోల్డెన్ జూబ్లీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీరామ్ కు సత్కారం



కాకినాడ జూలై 30(జిఎస్ బి వార్త) గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న పేద ప్రజలకు రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్బు సేవలు అందించడానికి ప్రముఖ వైద్యులు సహాయ సహకారాలు అందించడం ద్వారా తమ ఆశయాలు నేర్చుకోవడానికి దోహదపడుతోందని క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మేడపాటి కృష్ణారెడ్డి అన్నారు. తమ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపు నందు పాల్గొని రోగులకు కళ్ళ పరీక్షలు నిర్వహించిన నయన కంటి ఆసుపత్రి అధినేత ఆప్తమాలజీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నయన శ్రీరామ్,వైద్య బృందం సేవలు ప్రశంసనీయమని ఆయన చెప్పారు. గురువారం డాక్టర్ శ్రీరామ్ చాంబర్లో క్లబ్ కార్యదర్శి వద్దాది ఆదిత్య ,కోశాధికారి నల్లమిల్లి మాచారెడ్డి, మెడికల్ క్యాంపు స్పాన్సర్ డాల్ఫిన్ హోటల్ అధినేత బదిరెడ్డి వెంకన్నలు కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ మెగా మెడికల్ క్యాంపు తాలూకు విశేష జ్ఞాపకం అందజేసి ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ రామ్ మాట్లాడుతూ రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ నిర్వహించే ఏ సేవా కార్యక్రమం లోనైనా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు .క్లబ్ నిర్వహిస్తున్న ఇటువంటి మెగా మెడికల్ క్యాంపులో రోగులకు అన్ని ఏర్పాట్లు చేసిన వైద్య శిబిర టీం ను ఆయన అభినందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం చాలా ఉందని డాక్టర్ శ్రీరామ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కంటి చూపు పై శ్రద్ధ తీసుకోకపోతే భవిష్యత్తులో అనేక ఇబ్బందులను చూడాల్సి వస్తుందని వివరించారు. ఈ అంశంపై రోటరీ గోల్డెన్ జూబ్లీ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా సూచించారు.

## కూటమి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యం

**శంకుస్థాపన కార్యక్రమం లో డిసిసిబి చైర్మన్, రంగనాగ్ లు**



సామర్లకోట, జూలై 30, జి ఎస్ బి వార్త : కూటమి ప్రభుత్వంతోనే అన్ని ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ లు పేర్కొన్నారు. గురువారం సామర్లకోట మున్సిపాలిటీ పరిధి 4వ వార్డు లో సుమారు రూ.21 లక్షల ఎస్సీ, ఎస్పీ నిధులతో ఆర్ సి సి డ్రైన్ నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన పనులకు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల నాగ్ లు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పెద్దాపురం, సామర్లకోట పట్టణాల్లో రోడ్లు, డ్రైన్లు నిర్మాణ పనులు చేపట్టి పలు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా తుమ్మల బాబు, రంగనాగ్ లు అన్నారు. ఈ సందర్భంగా వార్డులో ఉన్న పశువులమ్మ అమ్మవారి ఆలయంలో వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, సరోజ వాసు, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, తాతపూడి కృష్ణ బాబు, తుమ్మల ప్రసాద్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు అందుగుల మణి కుమారి జార్జి చక్రవర్తి, కాళ్ళ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ ఆలయంలో డిసిసిబి చైర్మన్ కుటుంబం పూజలు



పెద్దాపురం, జూలై 30, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) కుటుంబ సమేతంగా విచ్చేసి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, రైతాంగానికి సమృద్ధిగా వర్షాలు కురిసి వంటలు పుష్కలంగా పండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ, శాఖంబరి అమ్మవారు అన్నపూర్ణ స్వరూపిణిగా భక్తులను కరుణించే దైవమని, అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సుభిక్షం నెలకొని ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలమరశెట్టి సత్తిబాబు, ఓబులిశెట్టి గున్ని, వంగలపూడి సతీష్, కతారి శ్రీను, లక్ష్మణ్ దివాకర్ పాల్గొన్నారు.

## "ఇంటింటికీ తెలుగుదేశం" లో సమస్యలపై ఆరా

సామర్లకోట, జూలై 30, జి ఎస్ బి వార్త : స్వర్ణ పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోట పట్టణంలో 4వ రోజు "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో వార్డుల్లో సమస్యలపై ప్రజా ప్రతినిధులు ఆరా తీసారు. సామర్లకోట పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), కాకినాడ జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ లు ఈ కార్యక్రమం లో పాల్గొని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి రెండేళ్ల కూటమి ప్రభుత్వ అభివృద్ధిని వివరించారు. ఇంకా వార్డుల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కరపత్రాలు ప్రజలకు పంచి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కంటే జగదీశ్ మోహన్, అందుగుల జార్జ్ చక్రవర్తి, నిమ్మకాయల కిరణ్, బలుసు వాసు, తాతపూడి కృష్ణ బాబు, కాటమరెడ్డి అరుణ వాసవి, పిల్లాడి సత్యవతి, తాతపూడి వంశీ , వల్లూరి దొరబాబు, పిట్టా జానకి రామారావు, సరోజ వాసు, మలిరెడ్డి ప్రసాద్, గొల్తి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు అందుగుల మాణికుమారి. దేవళ్ళ జయలక్ష్మి, బొందల రామలక్ష్మీ శ్రీనివాస్, కొల్లి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## సమాజ సేవలో అందరు భాగస్వాములు కావాలి



పెద్దాపురం, జూలై 30, జి ఎస్ బి వార్త : దాతృత్వ భావనతో సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పిలుపునిచ్చారు. గురువారం పెద్దాపురం జనసేన పార్టీ కార్యాలయంలో పెద్దాపురం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు పోలమరశెట్టి సత్తిబాబు అధ్యక్షతన, జనసేన నాయకులు వెలివెల స్వప్న, కాపుగంటి కిషోర్ మరియు పలువురు దాతల సహకారంతో నిర్వహించిన పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని తుమ్మల రామస్వామి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం అత్యున్నతమైన సేవ అని అన్నారు. దాతృత్వం అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం, ఆహారం అందించడం, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం కూడా గొప్ప మానవతా విలువలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు చేతనైన మేరకు సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖర్ల సమ్మెకు సిపిఎం నాయకులు మద్దత్తు

సామర్లకోట, జూలై 30, జి ఎస్ బి వార్త : సామర్లకోట సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్లు చేస్తున్న సమ్మెకు మద్దతుగా సిపిఎం పట్టణ శాఖ కార్యదర్శి కరణం గోవిందరాజు, పట్టణ అభివృద్ధి వేదిక నాయకులు కరణం ఏడుకొండలు, తుంపాల శ్రీనివాస్ లు పాల్గొని మద్దతునిచ్చారు. దస్తావేజు లేఖరులు సమస్యల పరిష్కరించాలని, ప్రైవేటీకరణ ఆపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లేఖర్లు పెండౌన్ నిరసన చేపట్టి వారాలు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడాన్ని వారు తప్పుపట్టారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరవదిక సమ్మెలో లేఖర్ల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న “రెండేళ్ల నమ్మకం -- గోలకోటి దొరబాబు



ఐ. పోలవరం జులై 30 ( జియస్ బి వార్త) అభివృద్ధి, సంక్షేమం” డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ముమ్మిడివరం మండలం కోమానపల్లి గ్రామ లో క్లస్టర్ 1 గోలకోటి దొరబాబు,కో క్లస్టర్ పొద్దోకు నారాయణ రావు ఆధ్వర్యంలో వివిధ ఇళ్లను సందర్శించి, ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. “ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చే దిశగా నిరంతరం పనిచేస్తోంది. సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల విశ్వాసమే మా బలం. అదే విశ్వాసంతో మరింత అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది” అని అన్నారు. ఈ కార్యక్రమం లో కుంచనపల్లి వెంకన్నబాబు, పెనుమత్స కృష్ణ వర్మ, షేక్ సుభాన్ , మారెళ్ళ శ్రీనివాస్, గంటా లక్ష్మణ్ రావు, మెండా జగన్నాథం, మొలి నాగరాజు, రెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు

# 22ఏ నుండి ప్రయివేటు భూములను తొలగించాలి

**రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ జితేంద్ర..**



కోరుకొండ జూలై 30 (జి ఎస్ బి వార్త) : ప్రయివేటు భూములను 22ఏ నుండి తొలగించాలని విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ మారిశెట్టి జితేంద్ర, పలువురు రైతులు డిమాండ్ చేసారు. రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22–ఎ ప్రకారం ఈ జాబితాలోని భూములను అమ్మడం, కొనడం, గిఫ్ట్ ఇవ్వడం, తనఖా పెట్టడం కుదరదని ఫలితంగా అక్రమంగా ఈ జాబితాలో భూములు చేర్చడం వలన రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. వాస్తవానికి ఈ జాబితాలో ప్రభుత్వ భూములు, అటవీ ప్రాంతాలు, దేవాదాయ భూములు, వక్ఫ్ ఆస్తులు, అసైన్డ్ భూములు ఉంటాయని అయితే అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు ప్రయివేటు భూములను కూడా ఈ జాబితాలో చేర్చి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. కోరుకొండలో 22ఏ నుంచి విముక్తి కల్పించాలని పలువురు రైతులు చేస్తున్న పోరాటానికి జితేంద్ర అండగా నిల్చి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం, అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. కోసూరి శ్రీనివాస్ తమ కుటుంబానికి చెందిన నాలుగు ఎకరాలకు పైగా భూమికి 22ఏ నుంచి విముక్తి లభించడంతో కోరుకొండ లక్ష్మీ నరసింహస్వామికి 101కొబ్బరికాయలను కొట్టారు. ఈ కార్యక్రమానికి జితేంద్రను కూడా ఆహ్వానించడం, పలువురు బాధిత రైతులు కూడా హాజరవ్వడంతో అందరూ కొబ్బరికాయలు కొట్టారు. తొలుత రాష్ట్రంలో అక్రమంగా 22ఏ లో పెట్టిన లక్షన్నర ఎకరాలకు విముక్తి కల్పించాలని, రైతులు ఏళ్లతరబడి పడుతూన్న ఇబ్బందులను తొలగించాలని నినదిస్తూ ఆ వీధిలో పాదయాత్ర చేస్తూ ఆలయానికి చేరుకున్నారు. దేవదాయ శాఖ అధికారులు చేసిన పాపాలు ఎవరు కడుగుతారు ఎప్పటికి కడుగుతారు ఈసందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ అధికారులు తమ ఇష్టారాజ్యంగా 22ఏ లో రైతుల భూములను కూడా చేర్చడం వలన ఈ దుస్థితి దాపురించిందని మండిపడ్డారు. 2ఎకరాలు దేవుడి మాన్యం అయితే పక్కనున్న 8ఎకరాలు కూడా కలిపేసి పది ఎకరాలు 22ఏ లో చేర్చిన సందర్భాలు కనిపిస్తున్నాయని ఆయన ఆవేదన చెందారు. ‘దేవదాయ శాఖ అధికారులు చేసిన పాపాలు (తప్పులు ) ఎవరు కడుగుతారు, ఎప్పటికి కడుగుతారు’ అని ఆయన నిలదీశారు. అందుకే మెట్లు కడిగి ఆ నరసింహస్వామిని వేడుకున్నామని ఆయన వ్యాఖ్యానించారు. 22ఏ నుండి తొలగించాలని ప్రభుత్వం, మంత్రులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో జరగడం లేదని ఆయన విచారం వ్యక్తంచేసారు. ఎవరు అధికారంలో ఉంటె వాళ్ళ చుట్టూ రైతులు తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని, అయినా సమస్య సమస్యగానే ఉంటోందని ఆయన వాపోయారు. అధికారులు చేసిన తప్పులను అధికారులే సరిచేయాలని అయితే చాలామంది ఆదిశగా దృష్టి పెట్టడం లేదని ఆయన అన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, ఎండోమెంట్ శాఖల మంత్రులు ఎక్కడికక్కడ మకాం వేసి, వారి స్వీయ పర్యవేక్షణలో అధికారుల ద్వారా ఈ తప్పును సరిచేయించాలని ఆయన అభిప్రాయ పడ్డారు. భోగాపురంలో పదిమంది మంత్రులు మకాం వేసి పరిస్థితులను ఎలా చక్కదిదుద్దుతున్నారో అలాగే రైతుల బాధలను దృష్టిలో ఉంచుకుని మంత్రులు ఈ విషయంలో చొరవ చూపాలని ఆయన కోరారు. పోలవరం మోడీ వరం అని ఎలాగైతే బిజెపి వాళ్ళు తిరిగారో అలాగే అధికారుల పాలిట వరంగా మారిన 22ఏ పై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అమలాపురం, బేతంచెర్ల, తదితర ప్రాంతాల్లో ఇలాంటి సమస్యల విషయంలో లోకాయుక్తలో కేసు వేయించడం, హైకోర్టుకి వెళ్లడం ద్వారా పరిష్కారం చేశామని ఆయన ప్రస్తావించారు. కొందరు కలెక్టర్లు సరిగ్గా పనిచేయడం లేదని సాక్షాత్తూ అసెంబ్లీలోనే పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు వాపోయారని ఆయన గుర్తుచేస్తూ, 22ఏ విషయంలో కూడా అలాగే ఉందన్నారు. కిందస్థాయిలో ఏమి జరుగుతోందో ఉన్నతాధికారులు సరిగ్గా చూడడం లేదని, కేవలం ప్రకటనలతో సరిపెడుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా కలెక్టర్లు, ఆర్డీవోలు తలచుకుని చిత్తశుద్ధితో పనిచేస్తే ఈ సమస్య సులువుగా పరిష్కారమవుతుందని జితేంద్ర పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను గమనించి సత్వర పరిష్కారం చేయాలన్నారు. ఈసందర్భంగా రైతు కోసూరి శ్రీనివాస్ మాట్లాడుతూ 2016లో 259ఎకరాల జిరాయితీ భూములను దేవదాయ శాఖ భూములుగా చూపిస్తూ , 22ఏలో చేర్చారని దీనివలన తాము పోరాటం చేస్తూ వస్తున్నామని, ఒకటి రెండుసార్లు ఈ జాబితా నుంచి తీసేసినట్లు 2019లో ప్రకటించారని, అయితే మళ్ళీ 2024లో చేర్చేశారని ఆయన వివరించారు.అయితే తాము చేస్తున్న పోరాటానికి జితేంద్ర మద్దతిచ్చి తగు సూచనలు సలహాలు ఇవ్వడంతో 139ఎకరాలకు విముక్తి లభించిందని, అందులో తన భూమి కూడా ఉందని శ్రీనివాస్ చెబుతూ అందుకే లక్ష్మీ నరసింహస్వామికి కృతజ్ఞతలు చెబుతూ, మిగిలిన భూములకు కూడా విముక్తి కల్పించాలని కోరుతూ సంతోషంగా కొబ్బటికాయలు కొట్టానని తెలిపారు. పోరాటానికి అండగా నిలిచిన జితేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. రైతు ఉప్పలపాటి వీరాస్వామి మాట్లాడుతూ 1941లో బ్రిటిషు వారి హయాంలో భోగం పట్టాలుగా ఇచ్చారని,1956లో పట్టా భూములు క్రయ విక్రయాలు జరిగాయని, వాటిని కూడా 22ఏ లో చేర్చడం వలన రైతులుగా చాలా ఇబ్బందులు పడుతున్నామని విచారం వ్యక్తం చేసారు. తమ భూములకు కూడా విముక్తి కల్పించాలని కోరారు. రైతులు కోడినాగు ప్రసాద్, మద్దాల రమణ తదితర రైతులు మాట్లాడుతూ 22ఏ లో అక్రమంగా చేర్చిన భూములకు విముక్తి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇసుకపల్లి రాజారావు, కోసూరి శ్రీను, మద్దాల రమణ, ఉప్పలపాటి వీరాస్వామి, కోడి నాగుల ప్రసాద్, వాక నరసింహారావు, కోడి నాగుల అప్పన్న, ముత్యం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# 22ఎ నిషేధిత భూముల సవరణకు అవకాశం

**ఆర్డీఓ మల్లిబాబు**



కాకినాడ సిటీ జూలై 30 జి ఎస్ బి వార్త : 22-A నిషేధిత జాబితాలో పొరపాటున చేర్చబడినట్లు భావించే భూయజమానులు ప్రైవేట్ పట్టా భూములను సవరించుకునేందుకు బాధితులు తమ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ మల్లిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రెవెన్యూ (రిజిస్ట్రేషన్) శాఖ జారీ చేసిన G.O.Ms.No. 444 (తేదీ: 27.07.2026) ప్రకారం 22-A భూముల పరిష్కారానికి ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేసిందని, కావున ప్రైవేట్ పట్టా భూములు పొరపాటున ఈ జాబితాలో చేర్చబడినట్లు భావించే భూ యజమానులు తమ పట్టాదారు పాస్‌బుక్, రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు, కోర్టు ఉత్తర్వులు (ఉన్నట్లయితే), తాజా ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్ మరియు ఇతర ఆధార పత్రాలతో సంబంధిత తహశీల్దారు వారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమర్పించిన దరఖాస్తులను అధికారులు జీవో నెం. 444 మరియు ప్రభుత్వ నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఉన్న కేసుల్లో తదుపరి చర్యలు చేపడతారని, ప్రైవేట్ పట్టా భూ యజమానులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో మల్లిబాబు కోరారు.

# యనమల సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నెహ్రూ



జగ్గంపేటజులై 30 జి ఎస్ బి వార్త : తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి యనమల రామకృష్ణుడి గారి సోదరుడు, ఏవి నగరం మాజీ సర్పంచ్ యనమల సత్యనారాయణ దశదినకర్మ గురువారం ఏవి నగరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ఏవీ నగరం గ్రామానికి సర్పంచ్ గా, టిడిపి నాయకుడిగా ఆయన చేసిన సేవలను నెహ్రూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, యనమల సోదరుడు యనమల నాగేశ్వరరావు, యనమల వెంకట్రావు, యనమల రాజేష్, యనమల పెద్దబాబు జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భారత్, కన్నబాబు, భూపాలపట్నం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద అధికారులతో సమీక్ష సమావేశం

**ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు**



ఐ. పోలవరం జులై 30( జియస్ బి వార్త)అల్లూరి సీతారామరాజు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సంబంధించి కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించేందుకు రాజాశీ నియోజకవర్గానికి పరిశీలకులుగా నియమితులైన ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రాజాం శాసనసభ్యులు కొండ్రు మురళి తో కలిసి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, వేదిక, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల రాకపోకలు, పార్కింగ్, తాగునీరు, వైద్య సేవలు తదితర ఏర్పాట్లపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రతి ఏర్పాటును సకాలంలో పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులు అధికారులకు సూచించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ప్రపంచం మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం అవగాహన




కరప (జివస్ బి వార్త) : కరప మండలం, కూరాడ జడ్పీ హై స్కూల్లో గురువారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. హెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా విద్యార్థి, విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం (ఐజూఖ) సోషల్ వర్కర్ చినబాబు మాట్లాడుతూ, ప్రస్తుతం మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్ ) అనేది సమాజంలో విస్తృతంగా జరుగుతున్న తీవ్రమైన నేరమని తెలిపారు. ఉద్యోగాలు, ఉన్నత విద్య, వివాహాలు మరియు ఇతర అవకాశాల పేరుతో మోసగించి మహిళలు, యువతులు, చిన్నారులను అక్రమ రవాణాకు గురిచేస్తున్నారని వివరించారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని, అలాగే బాలల హక్కులు, బాలల రక్షణ చట్టాలు, మానవ అక్రమ రవాణాను నిరోధించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత గురించి అవగాహన కల్పించారు. అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే పానల్ అడ్వకేట్ ఏసుబాబు , ముకేశ్, సునీల్ కుమార్,కుటుంబ రావు కాకినాడ వారు మాట్లాడుతూ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థి వయసులోనే అన్ని నేర్చుకొని నైతిక విలువలను పెంపొందించుకుని మంచి భవిష్యత్తును ఏర్పరచుకుని సమాజంలో కుటుంబానికి పేరు తెచ్చే వారిగా జీవించాలని పిలుపునివ్వడం జరిగింది విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని, మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్స్ గ్రామ మహిళా సంరక్షకురాలు, ఖఅఎ, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్స్యకార కుటుంబాలతో మమేకమైన ‘ఇంటింటికి తెలుగుదేశం’ కార్యక్రమం

**- మత్స్యకారుల సంక్షేమం, కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై అవగాహన కల్పించిన నాయకులు**

**- ప్రతి కుటుంబాన్ని కలిసి సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు**




కాకినాడ రూరల్ జూలై 30 జి ఎస్ బి వార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, వారి అభిప్రాయాలను నేరుగా తెలుసుకునే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన ‘ఇంటింటికి తెలుగుదేశం’ కార్యక్రమం గురువారం కాకినాడ రూరల్ మండలంలోని సూర్యారావుపేటలో ఉత్సాహంగా నిర్వహించారు. టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు మత్స్యకార కుటుంబాల ఇళ్లను సందర్శించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మత్స్యకార కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, సూపర్–6 హామీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు ప్రోత్సాహక పథకాలు, సామాజిక భద్రతా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు తమ వృత్తికి సంబంధించిన సమస్యలు, స్థానిక అవసరాలు, అభివృద్ధి పనులను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ జడ్పీటీసీ నూరుకుర్తి వెంకటేశ్వరరావు, క్లస్టర్ కన్వీనర్, మాజీ ఏఎంసీ చైర్మన్ కర్రి వెంకటరాజు, ప్రకాష్,నరసింగరావు, మాజీ కార్పొరేటర్ పాలిక ఉషారాణి,మాజీ సర్పంచ్ పిల్లి కృష్ణ ప్రసాద్ (బుజ్జి),సూర్యారావుపేట టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఓరిపల్లి విజయ్ కుమార్, తొలం రామకృష్ణ, కాళ్ళ శ్రీనివాస్, మద్దూరి స్వామి, లోవరాజు, పెంకె వీరబాబు, కూటమి నాయకులు, మహిళలు, యువత, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి నగర్‌లో ఘనంగా ‘గ్రీన్ పోస్టర్’ చిత్రలేఖనం పోటీలు



కాకినాడ సిటీ జూలై 30 జి ఎస్ బి వార్త : స్థానిక శ్రీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు అసోసియేషన్ ఆలయన్స్ వివేకానంద క్లబ్ ఆధ్వర్యంలో “ప్రకృతి స్ఫూర్తితో – మన భవిష్యత్తు వాతావరణం కోసం” అనే అంశంపై ‘గ్రీన్ పోస్టర్’ చిత్రలేఖనం పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలయన్స్ వనుం శ్రీనివాసరావు విచ్చేసి, పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ”పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు ఈ పోటీలు ఎంతో దోహదపడతాయి. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు: ప్రథమ బహుమతి: 5,000/- ద్వితీయ బహుమతి: 3,000/-తృతీయ బహుమతి: 2,000/- అందజేస్తాం. జిల్లా స్థాయి విజేతలు ఇంటర్నేషనల్ కాంపిటేషన్‌కు అర్హత సాధిస్తారు. అక్కడ విజేతలకు ప్రథమ బహుమతి 50,000/-, ద్వితీయ 25,000/-, తృతీయ 15,000/-, కన్సోలేషన్ బహుమతిగా 5,000/- తో పాటు ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుంది.?ఈ కార్యక్రమంలో క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ ఉ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ అలై కే. సతీష్, క్లబ్ ప్రెసిడెంట్ అలై వి. వెంకటేష్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు అలయన్స్ కొమ్మన తాతారావు (ఎల్ఎంఎఫ్ క్లబ్ సభ్యులు), డిస్ట్రిక్ట్ అడ్మిన్ సెక్రటరీ అలై బాలా త్రిపుర సుందరి, జోన్ చైర్మన్ అలై ఎం. వికాస్, అలై బి. గోపిరెడ్డి, క్లబ్ మాజీ సెక్రటరీ అలై ఎన్. నగేష్, పాఠశాల హెచ్ఎం ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు సుకన్య, పరిమళ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## మళ్లీ మళ్లీ చూడాలనిపించే విజువల్ వండర్ నితీష్ తివారీ 'రామాయణం'




ఇది మళ్లీ మళ్లీ చూడాలనిపించే ఒక ట్రైలర్. ఇది భారతీయ పురణేతిహాసానికి సంబంధించిన ఒక అద్భుతమైన గాధకు సంబంధించిన ట్రైలర్. హాలీవుడ్ నుంచి ఎన్నో సూపర్ హీరో ఫ్రాంచైజీ ట్రైలర్లను చూసిన కళ్లు నమ్మలేని ఒక భారతీయ అద్భుతం. దీనికి తెర తీసిన దిగ్ధర్శకుడు నితీష్ తివారీ. ఇక్కడ మార్వల్ హీరోలు కనిపించరు. కేవలం పురాణేతిహాసం రామాయణంలోని సూపర్ హీరోల కథ ఇది. మార్వల్ హీరోలను మించి మార్వలస్ అనిపించే గగుర్పాటుకు గురి చేసే విన్యాసాలను తెరపై చూడొచ్చని భరోసానిచ్చింది ఈ ట్రైలర్. భారతీయ పురాణేతిహాసాల్లో అసాధారణ కథగా హృదయాను ఏల్తున్న -రామాయణం- ఇప్పుడు పెద్దతెర సంచలనాలకు సిద్ధమవుతోంది. ప్రముఖ దిగ్దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం గురించి ఇప్పటికే భారతదేశం సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు తెలుసు. ఇటీవలి వాయిదా తర్వాత ఇప్పుడు ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. ఇప్పటికే ఇది ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటూ మళ్లీ మళ్లీ చూడాలనేంతగా కట్టిపడేస్తోంది. హాలీవుడ్ నుంచి ఎన్నో సూపర్ హీరో ఫ్రాంచైజీ ట్రైలర్లను చూసిన ప్రేక్షకుల కళ్లకు, ఇది ఒక నమ్మలేని భారతీయ అద్భుతంగా కనిపిస్తోంది. ఇక్కడ మార్వెల్ సూపర్ హీరోలు కాకుండా.. మన భారతీయ పురాణేతిహాసంలోని సూపర్ హీరోలు కనిపించడం విశేషం. మార్వెల్ హీరోలను మించిపోయేలా... గూస్‌బంప్స్ తెప్పించే విన్యాసాలతో ఈ చిత్రం సరికొత్త అనుభూతిని ఇవ్వబోతోందని ట్రైలర్ నిరూపించింది. ఈ మోస్ట్ అవైటెడ్ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ గురువారం ఉదయం బ్రహ్మ ముహూర్తంలో (ఉదయం 4:15 గంటలకు) విడుదల చేశారు. 4 నిమిషాల 9 సెకన్ల నిడివి ఉన్న ఈ ట్రైలర్ ప్రారంభంలోనే లంకాధిపతి రావణుడిగా కన్నడ సూపర్ స్టార్ యశ్ ఎంట్రీ అదిరిపోయింది. ముఖం కప్పుకుని నడుస్తూ -నేనే మీ కొత్త రాజు- అని చెప్పే డైలాగ్.. ఆ తర్వాత -దేవ లోకం.. భూలోకం.. పాతాళ లోకం.. మూడింట్లోనూ ఒక్కడే రాజు-- అంటూ రావణుడు గర్జించే ఘట్టాలు ప్రతి ఒక్కరినీ అలరిస్తున్నాయి. లంక వైభవం, పుష్పక విమానం, రావణుడి శక్తియుక్తులను అత్యంత గ్రాండ్‌గా చూపిస్తూ రావణుడి పాత్ర ఎంత బలంగా ఉండబోతోందో మొదటి సన్నివేశాల్లోనే స్పష్టం చేశారు. అధర్మం పెరిగిపోయి.. మంచి-చెడుల మధ్య సమతుల్యత దెబ్బతిన్నప్పుడు ఆ ధర్మాన్ని కాపాడేందుకు విష్ణుమూర్తి మానవ రూపంలో శ్రీరాముడిగా జన్మిస్తాడని వివరించే ఘట్టాలు ఎంతో భావోద్వేగంగా సాగాయి. శ్రీరాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ అద్భుతంగా ఒదిగిపోయారు. గుర్రపు స్వారీ చేస్తూ... తండ్రి దశరథుడి (అరుణ్ గోవిల్)తో సమయం గడిపే దృశ్యాలు... అలాగే సీతాదేవిగా సాయి పల్లవి పరిచయం అయ్యే సన్నివేశాలు విజువల్ వండర్‌గా ఉన్నాయి. రాముడు-సీతల కళ్యాణం, ఆ తర్వాత కైకేయి (లారా దత్తా) నిర్ణయం వల్ల రాముడు- సీత- లక్ష్మణులు అడవులకు పయనం కావడం వంటి కీలక ఘట్టాలను ట్రైలర్‌లో కళ్లకు కట్టినట్లు చూపించారు. పాత్రల విషయానికి వస్తే... ఈ ట్రైలర్ లో మొత్తాన్ని రావణుడైన యష్ కబలించాడు! అంటే అతి శయోక్తి కాదు. అతడి పాత్రను అంతర్జాతీయ స్థాయిలో ఆవిష్కరించడంలో నితీష్ సఫలమయ్యాడు. అయితే ప్రశాంత స్వభావంతో శ్రీరాముడి పాత్రను చాలా టోన్ డౌన్ చేసి ట్రైలర్ లో ఎంతో బ్యాలెన్స్ డ్ గా చూపించారు. శ్రీరాముడి పరాక్రమాన్ని అనవసర హైప్ తో ఎక్కడా చూపించలేదు. రామ-రావణుల యుద్ధాన్ని గ్రాఫికల్ విజువల్ వండర్ గా తీర్చిదిద్దినా అతిశయోక్తి అనిపించకుండా ప్రతి సన్నివేశాన్ని సమతూకం వేసి చూపించారు. ఇక సీతాదేవిగా సాయి పల్లవి తనదైన సహజ నటనతో.. ప్రశాంతమైన గంభీరతతో అలరించింది. అంతేకాకుండా ఒక సన్నివేశంలో సీతాదేవి ఆయుధం పట్టుకుని కనిపించడం ప్రేక్షకులను ఎంతగానో ఆశ్చర్యపరిచింది. లక్ష్మణుడిగా రవి దూబే అలరించగా.. రాముడు వనవాసానికి వెళ్తుంటే తండ్రి దశరథుడిగా అరుణ్ గోవిల్ పరుగెత్తే భావోద్వేగ సన్నివేశం గుండెలను పిండేసేలా ఉంది. అలాగే లక్ష్మణుడు శూర్పణఖ ముక్కు కోసే సన్నివేశం... రావణుడి చెల్లెలు శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్ అందచందాలు- నటన.. వివేక్ ఒబెరాయ్, సౌరభ్ సచ్‌దేవా వంటి ఇతర తారాగణం మెరుపులు ట్రైలర్ ప్రాముఖ్యతను మరింత పెంచాయి. ఈ విజువల్ వండర్‌కు మరో ప్రధాన బలం సంగీతం. ఆస్కార్ విజేతలు ఏఆర్ రెహమాన్- హన్స్ జిమ్మర్ కలిసి అందించిన నేపథ్య సంగీతం ప్రతి సన్నివేశాన్ని మరో స్థాయికి తీసుకెళ్లింది. అయోధ్యా నగర అందాల నుంచి లంకా దహనం వరకు... రాముడు-రావణుల యుద్ధ సన్నివేశాల వరకు విజువల్స్‌కు తగ్గట్లుగా వచ్చిన ఆర్ఆర్ ప్రేక్షకులకు రోమాంచిత అనుభూతిని ఇస్తుంది. లంకాధిపతి రావణుడి రాకతో ప్రారంభమై.. ముల్లోకాల సాక్షిగా రావణుడిని అంతం చేస్తానని శ్రీరాముడు ప్రతిజ్ఞ చేసే ఘట్టంతో ఈ ట్రైలర్ ముగుస్తుంది. మొత్తానికి నితీష్ తివారీ -రామాయణం- ఇండియన్ సినిమా స్థాయిని అంతర్జాతీయంగా మరో మెట్టు ఎక్కించడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఒంటరి దీవిలో ఒంటరిగానే.. త్రిష హైడ్ అండ్ సీక్ గేమ్?



తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తో తన సాన్నిహిత్యం గురించి మీడియా హైప్ క్రియేట్ చేస్తున్న కొద్దీ దానిని లైట్ తీస్కుంటూనే ఉన్నారు స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్. రాష్ట్రంలో రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకుని.. విజయ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆయనతో తనకున్న సాన్నిహిత్యంపై వస్తున్న వార్తలపై స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ చాలా సీరియస్‌గా ఏమీ స్పందించడం లేదు. మీడియా ఎంతగా హైప్ క్రియేట్ చేస్తున్నా తను మాత్రం చాలా లైట్ తీసుకుంటున్నారు. విజయ్ సిఎమ్ కావాలని కోరుకున్న అభిమానులలో త్రిష మొదటి వరుసలో ఉంటారు. తమిళనాడులో విజయం సాధించడమే కాకుండా ఆయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా వీరిద్దరి బంధం గురించి తమిళ నాట అనేక పుకార్లు షికారు చేస్తూనే ఉన్నాయి. విజయ్ స్వయంగా త్రిషతో కలిసి కొన్ని సందర్భాల్లో కనిపించడంతో నెటిజన్లు వీరిపై రకరకాల ఊహాగానాలు చేస్తున్నారు. పలు సందర్భాలలో త్రిష ఎంతో ఎమోషనల్‌గా స్పందిస్తూ తమ మధ్య ఉన్నది కేవలం స్నేహం మాత్రమేనని చెప్పే ప్రయత్నం చేసినా.. అభిమానులు లేదా నెటిజన్లు మాత్రం దానిని నమ్మేందుకు సిద్ధంగా లేరు. ముఖ్యంగా విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలు...ఆయన విడాకుల వ్యవహారాలు బయటకు వచ్చిన ప్రతిసారీ సోషల్ మీడియాలో త్రిష పేరు మళ్లీ తెరపైకి వస్తోంది. ఎంతగా రూమర్లు వచ్చినా ఇద్దరూ బహిరంగంగా వీటిపై ఎలాంటి క్లారిటీ ఇవ్వకపోవడంతో ఈ కథనాలకు అడ్డుకట్ట పడటం లేదు ఇలాంటి పరిస్థితుల్లో త్రిష సోషల్ మీడియాలో పోస్ట్ చేసే ప్రతి ఫోటో.. క్యాప్షన్ విపరీతంగా వైరల్ అవుతున్నాయి. తాజాగా విదేశాల(ఆస్ట్రేలియా)లోని ఒక ఒంటరి దీవిలో ఉన్నట్లుగా కనిపిస్తున్న ఫొటోలను పంచుకుంటూ త్రిష ఒక ఆసక్తికరమైన క్యాప్షన్ జత చేశారు. బ్రౌన్ కలర్ టాప్, మ్యాచింగ్ స్కర్ట్ ధరించిన కొన్ని ఫొటోలను షేర్ చేస్తూ.. --పట్టించుకోకుండా గడపడం అనేది మన ఎంపిక. దాన్ని ఎంచుకోండి... స్మైల్..! అని రాసుకొచ్చారు. తాను ఇంకా ఒంటరిగానే ఉన్నానని చెప్పకనే చెబుతూనే.. రూమర్లను లైట్ తీసుకోమని సందేశం ఇచ్చినట్లు ఈ పోస్ట్ ఉంది. ఇటీవల తమిళనాడు సీఎం విజయ్ 52వ పుట్టినరోజు సందర్భంగా (జూన్ 22) త్రిష పెట్టిన పోస్ట్ సోషల్ మీడియాను ఊపేసింది. కేక్‌ల ముందు విజయ్ కూర్చుని ఉండగా.. అతడి వైపు త్రిష ఎంతో ఆప్యాయంగా చూస్తున్న ఒక ప్రత్యేకమైన ఫోటోను షేర్ చేస్తూ.. --ప్రతిదానికీ ఓ అర్థాన్ని ఇచ్చే వ్యక్తికి జన్మదిన శుభాకాంక్షలు-- అంటూ ఎమోషనల్ క్యాప్షన్ ఇచ్చారు. ఈ పోస్ట్ ఆ సమయంలో ఇంటర్నెట్‌లో విపరీతమైన చర్చకు దారితీసింది. వీరి బంధంపై వస్తున్న ఊహాగానాలకు మరింత ఆజ్యం పోసింది. మరో చందమామ కథలాంటి ఇంట్రెస్టింగ్ డ్రామా తమిళ చిత్ర పరిశ్రమలో విజయ్- త్రిషలు అత్యంత ప్రజాదరణ పొందిన ఆన్-స్క్రీన్ జోడీగా పాపలరయ్యారు. గతంలో వచ్చిన గిల్లి, తిరుపాచి, ఆతి, కురువి చిత్రాల నుంచి ఇటీవల వచ్చిన భారీ బ్లాక్‌బస్టర్ -లియో- వరకు వీరిద్దరి కాంబినేషన్ బాక్సాఫీస్ వద్ద ఎంతో గొప్ప విజయం సాధించింది. అయితే వెండితెరపై కనిపించే ఈ కెమిస్ట్రీ నిజ జీవితంలోనూ ఉందంటూ నెటిజన్లు ప్రచారం చేస్తున్న క్రమంలో.. ఈ -హైడ్ అండ్ సీక్ గేమ్- ఎటు దారితీస్తుందోనని కోలీవుడ్‌లో ఆసక్తికర చర్చ నడుస్తోంది.


మొనాకో విహారయాత్రలో ఆమ్నా షరీఫ్ ఆకట్టుకునే అందమైన లుక్


రోజ్ సర్దానా గ్లామరస్ నైట్ లుక్: అందం మరియు ఆత్మవిశ్వాసాల కలయిక


అందమైన ఎరుపు రంగు దుస్తుల్లో మెరుస్తూ సమ్మర్ ఫ్యాషన్ గోల్స్ సెట్ చేస్తున్న రాశి సింగ్

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Jana Nayagan Crosses Rs 100 Crore in TN as Vijay Sets a New Record



Director H. Vinoth's action drama Jana Nayagan, starring Vijay and Pooja Hegde, has achieved major box office success after its theatrical release on July 23, 2026. Despite facing an online leak in April prior to its release, the film quickly surpassed Rs 250 crore at the worldwide box office. In Tamil Nadu, the film crossed the prestigious Rs 100 crore gross mark, making it Vijay's ninth consecutive movie to accomplish this feat in the state. The previous eight films in his career to achieve a Rs 100 crore Tamil Nadu gross are Theri, Mersal, Sarkar, Bigil, Master, Beast, Varisu, and Leo.

So, every single film of Vijay since 2016 has grossed the one-billion mark in his home turn. Jana Nayagan has generated immense attention nationwide as it marks Vijay's official farewell film before his transition into full-time politics. Produced by Venkat K. Narayana under KVN Productions, the political action thriller co-stars Bobby Deol, Mamitha Baiju, Pooja Hegde, Nassar, Prakash Raj, Gautham Vasudev Menon, Narain, and Priyamani.

## Nepal Extends Curfew in India-Bordering Areas as Tensions Persist



Kathmandu: An indefinite curfew continued in several parts of Nepal's India-bordering Sunsari district in the Koshi province for a fourth day on Thursday, following communal violence that left one person dead and several injured. The security situation in the district is gradually improving, said Assistant Chief District Officer, Sunsari, Poshan Lamichhane. The district administration has extended the curfew, first imposed on Monday, to ten areas, including the East-West Highway, to control the situation. It will remain in force until further notice.

Under the curfew, the movement of people, gathering, demonstration, public meeting and sit-in are strictly prohibited. Security has been stepped up in various sensitive areas and government offices. Prime Minister Balendra Shah has called a meeting of the National Security Council on Thursday to review the security situation in the country, especially in Sunsari district. One person was killed and more than a dozen people, including security personnel, were injured when police opened fire to disperse clashing groups after a dispute during celebrations by two religious communities.

## 3 Firefighters Die as Southern Europe Burns; France Fights Huge Blaze

Lege-Cap Ferret: An uncontained wildfire four times the size of Paris threatened to surge again in southwest France on Wednesday -- as three firefighters died in Greece and crews across southern Europe confronted a punishing mix of heat, drought and strong winds. The deaths on Crete brought a fatal new dimension to a wildfire emergency stretching from the Atlantic coast to the eastern Mediterranean. At the peak of the evacuations, a third of a million people were driven from homes and vacation sites in France and Spain.

In France's Gironde region, the country's biggest blaze had not spread during a calm night, authorities said. But as temperatures approached 40 degrees Celsius Wednesday afternoon and winds strengthened, the reprieve threatened to be short-lived. The landscape was so combustible that investigators believe routine brush-clearing work near a high-voltage line may have sparked the inferno, even though the work appeared to comply with regulations.

At the command centre in Lege, firefighters bent over maps spread across a car hood, tracking three danger zones: northern Cap-Ferret; the wooded corridor around Marcheprime, Cestas and Saint-Jean-d'Illac; and a military site near Martignas, where a major outbreak forced a large deployment. Both firefighters and residents mobilise against the blaze More than 2,200 firefighters and over 20 aircraft remained mobilised, backed by crews from across France and European partners. "We strike quickly and strike hard at any new smoke emissions," Gironde fire commander Matthieu Jomain said. Beyond the command centre, civilians were trying to hold the line themselves. At Souge, volunteers flooded the edges of dirt tracks while a local digger driver plowed through still-burning soil, trying to keep flames from crossing back when the expected west wind arrived. In Lacanau, residents pumped water from a lake into tanks headed for hot spots and firefighters' cisterns.

# This Is Not Democracy: Opposition on Anti-Paper Leak Bill



The Lok Sabha on Wednesday passed the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026, after a stormy debate in which both the treasury and opposition benches supported stricter action against paper leaks but sharply differed over the government's handling of the NEET controversy and the police action against student protesters. Introducing the Bill, Union Minister Jitendra Singh said the amendments reflected the government's willingness to "learn from experience" and strengthen the anti-paper leak law enacted in 2024. He said 52 FIRs had been registered under the existing law and asserted that the Centre had acted swiftly against those involved in examination fraud. Singh also accused the opposition of politicising the issue instead of offering constructive suggestions.

Leader of the Opposition Rahul Gandhi praised students who had led protests over the NEET paper leak, saying they had safeguarded the country's future by forcing attention on examination integrity. "I congratulate all the students who protested. The future of the country is secure because of them," Gandhi said, adding that all political parties should appreciate the role played by students. He also said India's education system was expensive and paper leaks inflicted severe emotional and financial hardship on families.

Gandhi questioned the police action against protesters, arguing that only the Prime Minister or the Union Home Minister could authorise such use of force. He also alleged that the RSS, and not former education minister Dharmendra Pradhan alone, was the "real enemy" of students. Congress MP Priyanka Gandhi Vadra echoed concerns over the crackdown, saying the entire country had witnessed the police action. Referring to injured demonstrators, she alleged that one student had lost an eye during the protests and demanded accountability from the government.

Congress deputy leader Gaurav Gogoi accused the Centre of subjecting innocent students to "atrocities and oppression" for raising concerns over examination irregularities. He argued that students seeking justice should not have faced police action. Responding to the criticism, Jitendra Singh rejected the allegations, maintaining that the authorities had exercised "utmost restraint" and ensured that there were no casualties during the protests.

Samajwadi Party president Akhilesh Yadav also targeted the government over the alleged use of force against demonstrators. He claimed that pellet guns, tear gas shells and lathis had been used, leaving several students injured. Yadav questioned who had authorised the action, saying the Delhi Police and central armed forces function under the Union Home Ministry and must be answerable to Parliament. Trinamool Congress MP Mahua Moitra described the passage of the Bill as "an absolute mockery", arguing that the government had been forced to amend the 2024 law because it had failed to prevent paper leaks. While stating that the Opposition was prepared to support stronger legislation in the interest of students, she criticised the government for refusing to address key demands, including withdrawal of FIRs against protesting students, a discussion on the alleged use of force by the Delhi Police and CRPF/RAF, and a statement from Union Home Minister Amit Shah. Moitra also defended Rahul Gandhi, saying his remarks had been misconstrued because repeated disruptions prevented him from completing his speech. "This is not democracy," she said. Meanwhile, Maharashtra Deputy Chief Minister Devendra Fadnavis backed the legislation and criticised Rahul Gandhi's intervention, saying he had no time to listen to what he described as political rhetoric. Fadnavis said the focus should remain on strengthening laws to eliminate paper leaks and protect honest students. Despite the acrimonious exchanges, there was broad agreement across party lines that tougher legal provisions were necessary to curb organised examination fraud. The amendment provides for investigations to be completed within two months, time-bound trials through special fast-track courts, imprisonment of up to 10 years and fines of up to Rs 50 lakh for individuals involved in paper leaks, while organised crime syndicates could face fines of up to Rs 10 crore. The Bill was passed by voice vote, but the debate reflected continuing political divisions over the government's response to the NEET controversy and the treatment of students who took to the streets demanding accountability.

# Bhuvaneswari Asks Politicians Not To Drag Women Into Their Political Battles

Tirupati: Nara Bhuvaneswari, wife of Andhra Pradesh Chief Minister Nara Chandrababu Naidu, underlined that women should never be made targets in political battles, asking leaders not to drag women into controversies to settle scores. Addressing devotees after offering prayers to Goddess Draupadi at the Dharmarajulu Swamy Temple in Yamaganapalli during her visit to Kuppam on Wednesday, Bhuvaneswari said her speech is not part of any political campaign, but a message on the importance of respecting women.

rawing a parallel with the Mahabharata, she said Draupadi had been humiliated in the royal court to insult her family. She maintained that such attempts to target women for settling scores have no place in public life. Referring to the remarks made against her during the previous YSRC government's tenure, Bhuvaneswari alleged that her character had been questioned in the assembly only to attack her husband Chandrababu Naidu politically.

She asserted that she has nothing to prove about her character.Her husband and the people of Andhra Pradesh know who she is. No one has the right to make personal remarks about her or any woman. "If you have the courage, stand up and speak man to man. But do not drag a woman into it. I know who I am, and my husband knows who I am. People of the state also know me. I do not need to prove myself to anyone," Bhuvaneswari declared.

Thanking the people of the state for standing by her family during its dif-



ficult times, she said people supported Chandrababu Naidu, just as Lord Krishna had come to Draupadi's rescue. Bhuvaneswari recalled Naidu's detention in the alleged ?26-crore case and the Alipiri Naxalite bomb attack, saying her family had faced many hardships and would always remain grateful to the people for their support.

## Japan Earthquake: Rescuers Search for Survivors as Death Toll Rises to 18

KUMAMOTO, Japan: Soldiers and emergency workers combed through a badly damaged shopping mall and collapsed houses looking for trapped survivors Wednesday after a powerful earthquake that killed at least 18 people, including a foreigner, in southwestern Japan. The magnitude 7.1 earthquake that hit a day earlier in the Kumamoto area on the southern main island of Kyushu also left at least 62 people injured, six of them seriously, the prefectural government said. The tally has been steadily growing, fanning fears it may continue to rise. Some of the most serious damage was at the Aeon Mall shopping center in the town of Kashima, which was bustling with thousands of people when the quake happened. The company said some 3,000 customers were evacuated to a parking lot before a gas explosion happened in another part of the mall, where some people were still working. Fumika Ono was shopping at a mall with her older sister when the ground shook so fiercely she lost her balance and ducked. Children began screaming and goods scattered on the floor. The 19-year-old was among the crowd of shoppers who managed to escape safely. The sweltering weather heightened worries about the survivors as rescuers braved the heat. It remained unclear how many people might still be missing. The mall's second floor collapsed, trapping people. Witnesses said the explosion shook the area as much as the quake.

# పోలవరం ప్రాజెక్టు ఆధారిత పర్యాటక అభివృద్ధిపై వినతి



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : రాజమహేంద్రవరం ఎమ్మెల్సీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని కలిసి పోలవరం ప్రాజెక్టు ఆధారిత పర్యాటక అభివృద్ధిపై వినతిపత్రం సమర్పించారు. పోలవరం ప్రాజెక్టును కేంద్రంగా చేసుకుని రాజమహేంద్రవరం--పోలవరం--భద్రాచలం స్పిరిచ్యువల్, హెరిటేజ్, ఎకో, రివర్ క్రూయిజ్ టూరిజం కారిడార్ అభివృద్ధి చేయాలని, గోదావరి నదీ తీరాల అభివృద్ధి, పాపికొండల ప్రాంతంలో ఎకో టూరిజం, క్రూయిజ్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం వంటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు. అలాగే గోదావరి పుష్కరాలు--2027 నాటికి ఈ అభివృద్ధి పనులు పూర్తి చేసేలా స్వదేశ్ దర్శన్, ప్రసాద్ తదితర కేంద్ర పథకాల ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేసి, సమగ్ర టూరిజం మాస్టర్ ప్లాన్ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరిగి, గిరిజన ప్రాంతాలు మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థకు విశేష ప్రయోజనం చేకూరుతుందని సోము వీర్రాజు తెలిపారు.

# పాపం పసికందు

### ముళ్లపొదల్లో వదిలివేయబడిన నవజాత శిశువును స్థానికుడు





ఐ. పోలవరం జులై30 ( జియస్ బి వార్త) ఐ. పోలవరం మండలం గుత్తెనదీవి గ్రామంలో ముళ్లపొదల్లో వదిలివేయబడిన నవజాత శిశువును స్థానికుడి అప్రమత్తతతో సురక్షితంగా రక్షించారు. గ్రామానికి చెందిన మందపాటి వీరవెంకట సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం, గురువారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో గ్రామస్తులు తాగునీటి కొళాయి వద్ద ఉండగా, సమీపంలోని డొంక వైపు నుంచి శిశువు ఏడుపు వినిపించింది. మొదట అది ఏ జంతువు శబ్దమో అర్థం కాకపోయినా, దగ్గరికి వెళ్లి చూడగా ముళ్లపొదల్లో రక్తస్రావంతో ఉన్న నవజాత శిశువు కనిపించాడు. వెంటనే శిశువును ముళ్లపొదల నుంచి బయటకు తీసి ఇంటికి తీసుకెళ్లి శుభ్రం చేయించి, బొడ్డును కత్తిరించి అవసరమైన ప్రాథమిక సంరక్షణ అందించారు. అనంతరం గ్రామ పెద్దలకు సమాచారం ఇచ్చి ఆటోలో టి.కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందించగా, అనంతరం ఐసీడీఎస్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. శిశువును అక్కడ ఎవరు వదిలివెళ్లారనే విషయం ఇంకా తెలియరాలేదని స్థానికులు తెలిపారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, మరో కొద్ది సేపు ఆలస్యమైనా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉండేదని, సకాలంలో గుర్తించడం వల్ల శిశువు ప్రాణాలు దక్కాయని మందపాటి వీరవెంకట సత్యనారాయణ తెలిపారు.

# 28ఏళ్ల ఆర్టీసీ రైతు బజార్ అభివృద్ధి ఎప్పుడు?

### వినియోగదారుల మోడల్ రైతు బజార్'గా తీర్చిదిద్దాలి

### పౌరసంక్షేమం సంఘం డిమాండ్




ఎటువంటి అభివృద్ధికి నోచని కాకినాడ ఆర్టిసి కాంప్లెక్స్ రైతు బజార్‌ను నూతన నిర్మాణాలతో ఆధునీకరించాలని పౌర సంక్షేమం సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దళారీల వ్యవస్థను రాజకీయ వర్గాల కుమ్ములాటలను నిర్మూలించి, ప్రజలకు తక్కువ ధరకే తాజా కూరగాయలు అందించాలనే ఉన్నతమైన ఆశయంతో ప్రారంభమైన ఈ బజార్, ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యం, నిధుల కొరత, ప్రైవేటు వ్యక్తుల కోర్టు సివిల్ కేసుల వలయంలో చిక్కుకుని నూతన నిర్మాణానికి నోచకుండా రాజకీయ వైరి వర్గాల వైషమ్యా లకు నిత్యం ఆజ్యం పోసుకునే కాష్టంగా తయారయ్యి పూర్తిగా కుంటుపడిందని పౌర సంఘం కన్వీనర్ ప్రముఖ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. ఈ మార్కెట్ పరిసరాల్లో సరైన మురుగునీటి పారుదల వ్యవస్థ లేకపోవడం, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక వసతులు కరువవ్వడంతో రైతులు, వినియోగదా రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి తోడు కొందరు వ్యాపారుల మితిమీరిన ఆక్రమణల వల్ల అనుమతులు లేని అదనపు దుకాణాల వల్ల స్థానిక నివాసితుల ఇళ్ల గేట్లు బ్లాక్ అయి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. అత్యంత రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు రోజురోజుకూ జటిలమవుతున్నాయని మండిపడ్డారు. బర్మా కాలనీ ప్రాంత ప్రజలు ఇక్కడి రహదారిని వినియోగించుకునే అవకాశం లేకుండా మారిందన్నారు. బయటి ప్రజలు రైతు మార్కెట్ రోడ్డు లో రాక పోకలు సాగించడం కష్టంగా వుందన్నారు. ఓవర్ బ్రిడ్జి క్రింది కానులను సద్వినియోగం చేసుకునే చర్యలు లేవన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విక్రయ పన్ను, మార్కెటింగ్ శాఖ మున్సిపల్ అధికారులు ప్రైవేటు లీగల్ అడ్డంకులను త్వరితగతిన అధిగమింపజేసి ప్రస్తుతం ఉన్న రేకుల షెడ్ల స్థానంలో అన్ని వసతులతో కూడిన శాశ్వత భవన సముదాయాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. నూతన ఆధునిక కాంప్లెక్స్ నిర్మాణ సమయంలో దశాబ్దాలుగా ఇక్కడే వ్యాపారం నమ్ముకున్న లైసెన్స్ వ్యాపారుల ఉపాధి దెబ్బతినకుండా, వారికి సమీపంలోనే నమ్మకమైన తాత్కాలిక పునరావాసం కల్పించాలని కోరారు.

కేవలం తాత్కాలిక ముసుగు చర్యలతో కాలయాపన చేయకుండా, పాలకులు ప్రత్యేక నిధులు కేటాయించి దీనిని ఒక మోడల్ రైతు బజార్‌గా తీర్చిదిద్దాలని, వినియోగదారు లు కోరుతున్నారని తెలిపారు. సిటీ రూరల్ ఏరియాలో గాంధీనగర్, ఆర్టీసి కాంప్లెక్స్, తూరంగి, డైరీఫారం ప్రాంతీయంగా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులైన స్థానికులతో ఐదుగురు కార్యదర్శి వర్గ సభ్యుల బృందంగా 4 ప్రాంతాల్లో వినియోగదారుల సంక్షేమం కోసం పౌర సంఘం ఆధ్వర్యాన రిజిస్టర్డ్ నిర్వాహణ ద్వారా రైతు బజార్ వినియోగదారుల కోసం కమిటీలు ఏర్పాటు చేస్తామని సమస్యలను పరిష్కారాలను ప్రభుత్వానికి పౌర సూచనలుగా ప్రతి 3 నెలలకు వినియోగదారుల సమావేశాలు నిర్వహించి నివేదిస్తామని రమణ రాజు పేర్కొన్నారు.

# ఏలేరు కెనాల్ రెగ్యులేటర్ ను పరిశీలించిన రాష్ట్ర జల వనరుల మంత్రి నిమ్మల



సామర్లకోట, జూలై 30, జి ఎస్ బి వార్త : ఏలేరు 2/0 కాలువ నీటి ప్రవాహాన్ని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం సాయంత్రం పరిశీలించారు. కాకినాడ జిల్లాలో రెండు రోజుల పర్యటనలో ఆయన సామర్లకోటకు విచ్చేశారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో సాగునీటి సరఫరాను ఏలేరు, పిబిసి రెగ్యులేటర్లను ఆయన పరిశీలించి కాలువల ద్వారా విడుదలవుతున్న సాగునీటి జలాల స్థాయిని తెలుసుకున్నారు. సాగునీటి విడుదల సరఫరాపై ఆయన ఇరిగేషన్ ఎస్ ఇ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎస్సీ నరసింహమూర్తి మంత్రి తో మాట్లాడుతూ సామర్ల కోట ఐదు తూముల వద్ద ఏలేరు కాలువ ఆధునీకరణ కు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. గోదావరి, ఏలేరు కాలువల జలాలు ఒకే చోట నుంచి వెళుతున్నందున రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీరు అందించే విషయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు. సామర్లకోట పరిశీలనకు విచ్చేసిన మంత్రి రామానాయుడుకు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, ఇరిగేషన్ అధికారులు పుష్పగుచ్చాలనందించి దుస్సాలు వాళ్ళతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రైతు సంఘం నాయకులు మంత్రికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మంత్రి వెంట ఇరిగేషన్ ఈ ఎన్ సి నరసింహ మూర్తి, ఇరిగేషన్ అడ్వైజర్ ఎం వెంకటేశ్వరరావు, సిఇ చిన్నబాబు, ఈఈ రామకృష్ణ, శేషగిరి, డిఈ ఆనంద్, కూటమి నాయకులు కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, ఏలేరు వాటర్ డిస్టిబ్యూషన్ కమిటీ చైర్మన్ వెదుళ్ళ దొరయ్య రాజశేఖర్, తెదేపా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, నూనె రామారావు, రైతు నాయకులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాల చెరువు లన్నిటినీ రానున్న 10 రోజులలో నింపి శివారు భూములకు కూడా నీరు అందించాలి




రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : జిల్లాలో రుణాలు పొందిన రైతులతో పాటు, రుణాలు తీసుకోని రైతులు కూడా పంటల భీమా రక్షణ పొందేలా వచ్చే పక్షం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టండి.. అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి. తూర్పు గోదావరి జిల్లా ప్రత్యేక సాగునీటి సలహా మండలి సమావేశం గురువారం సాయంత్రం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఖరీఫ్-2026 (ఫసలీ 1436) సీజన్ పంటలకు నీటి సరఫరా, ఎల్ నినో అంశాలపై సాగునీటి సలహా మండలి విస్తృతంగా చర్చించింది. ప్రస్తుత 'సూపర్ ఎల్-నినో' వర్షాభావ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, గోదావరి నదిలో నీటి లభ్యత, అందుబాటులో ఉన్న నీటి వనరుల సమర్ధ వినియోగంతో సాగు, త్రాగు నీటి అవసరాలను తీర్చేందుకు చేపట్టవలసిన ప్రణాళికలను సాగు నీటి సలహా మండలి సమీక్షించింది. సమావేశంలో తొలుత ఇరిగేషన్ ఎస్ఈ జి. శ్రీనివాసరావు ఖరీఫ్ పంటలకు సాగు నీటి లభ్యతపై వివరిస్తూ అందుబాటులో ఉన్న గోదావరి జలాలతో గోదావరి కాల్వల క్రింద సాగైన పంటలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో నీరందించ వచ్చునని, అయితే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల క్రింద సాగుచేసిన పంటలకు, ముఖ్యంగా శివారు భూములకు నీటి ఎద్దడి ఉందని వివరించారు. అలాగే జిల్లాలో 60 శాతం వర్షపాతం లోటు వల్ల 10 మెట్ట ప్రాంత మండలాల్లోని సుమారు 9 వేల హెక్టార్ల పంటలకు నీటి ఎద్దడి ఉందని జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకట్రావు తెలియజేసారు. బోరుబావుల క్రింద ఉన్న పంటలకు ఖరీఫ్ లో ఇబ్బంది లేకపోయినా, వర్షాలు కురవక పోతే రబీలో భూగర్భ జలలాలు అడుగంటి సమస్యలు ఎదురు కావచ్చని గ్రౌండ్ వాటర్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఎల్-నినో పరిస్థితుల్లో ఎదురౌతున్న నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో వీలైనంత వరకు ఆరుతడి పంటల సాగు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రైతులను కోరారు. అలాగే తక్కువ నీటి వినియోగంతో పంటల సాగుచేసే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గత కొద్ది రోజులుగా ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాల వల్ల గోదావరి లోకి ఇన్ ఫ్లోస్ తరలి వచ్చే సూచన ఉందని, రానున్న 10 రోజల పాటు లిఫ్ట్ ల క్రింద ఉన్న 22 చెరువులన్నిటినీ పూర్తి స్తాయికి నింపాలని, వాటి క్రింద శివారు భూములకు కూడా నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న రంగంపేట చెరువు పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చాగల్నాగు, పుష్కర, సూరంపాలెం, వెంకటనగరం, తాళ్లపూడి లిఫ్ట్ ల క్రింద పంటలకు నీటి సరఫరా గురించి కలెక్టర్ సమీక్షించారు. లిఫ్ట్ పథకాలకు విధ్యుత్ సరఫరా సమస్యలు లేకుండా చూడాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల రైతులు నష్టపోకుండా జిల్లాలో పంట రుణాలు తీసుకున్న రైతులు, తీసుకోని రైతులు అందరూ తప్పని సరిగా క్రాప్ ఇన్స్యూరెన్స్ ప్రీమియం చెల్లించి బీమా రక్షణ పొందేలా ఎల్డిఎం, వ్యవసాయ అధికారులు వచ్చే 15 రోజుల పాటు ప్రత్తేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం కారణంగా ఏర్పడిన ఎల్ నినో పరిస్తితుల గురించి రైతులకు సమగ్ర అవగాహన కల్పించాలని కోరారు. రంగంపేట మండలం తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కోంటోందని, పశువుల త్రాగునీటికి కూడా రైతులు సమస్య ఎదుర్కోంటున్నారని, రంగంపేట చెరువుకు సత్వరం నీరందించాలని కోరారు. క్లిష్టపరిస్థితులలో రైతులకు అండగా నిలిచి ఆదుకోవాలని మండపేట ఎమ్మెల్యే వేగళ్ల జోగేశ్వరరావు అధికారులను కోరారు. ఈ సమావేశంలో పోలవరం లెప్ట కెనాల్ ఎస్ఈ బి. ఏసుబాబు, హెడ్ వర్క్స్ ఈఈ శ్రీనివాస్, ఎల్డిఎం డివి ప్రసాద్, పిడి మైక్రో ఇరిగేషన్ ఎ. దుర్గేశ్, సహకార అధికారి ఎంవి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి నమూనా సేకరణపై విద్యార్థులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన




అడ్డతీగల,(జిఎస్ బి వార్త) జూలై30: భూసార పరిరక్షణ, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో అడ్డతీగలలోని గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో గురువారం మట్టి నమూనా సేకరణపై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి సిహెచ్.శివ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి రామ్ మోహన్ రావు మాట్లాడుతూ, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే భూసార పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.వివిధ రకాల నేలలు,వాటి స్వభావం,వాటికి అనుకూలమైన పంటల సాగుపై విద్యార్థులకు వివరించారు. భూసార పరీక్షల ద్వారా నేలలో నత్రజని,భాస్వరం, పొటాష్ వంటి ప్రధాన పోషకాల లభ్యతను గుర్తించి, అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు వినియోగిస్తే సాగు ఖర్చు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.సహాయ వ్యవసాయ సంచాలకులు సావిత్రి మాట్లాడుతూ, రసాయన ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులను వినియోగించడం ద్వారా భూసారం పెరిగి,నేల సారవంతంగా మారడంతో పాటు నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని పేర్కొన్నారు.రైతులు భూమి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం మండల వ్యవసాయ శాఖ అధికారి సిహెచ్.శివ శ్రీనివాస్ విద్యార్థులకు పొలాల్లో మట్టి నమూనాలను శాస్త్రీయ పద్ధతిలో ఎలా సేకరించాలో ప్రత్యక్షంగా ప్రదర్శించి సరైన పద్ధతులలో మట్టి నమూనాలను సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ డి.ముత్తయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లు ప్రతిష్టాత్మకంగా జరగాలి

### సుందరీకరణ పనులపై సమీక్ష నిర్వహించిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



విజయనగరం జులై 30 (జిఎస్ బి వార్త) : ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరగనున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లు, సుందరీకరణ పనులు, పరిశుభ్రత కార్యక్రమాలు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సౌకర్యాలు, భద్రతా చర్యలు తదితర అంశాలపై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి పట్టాభితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేట్‌వేగా నిలవనున్న చారిత్రాత్మక ప్రాజెక్ట్ అని అన్నారు. ఈ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్రకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంతో పాటు పర్యాటకం, పారిశ్రామిక రంగం, ఐటీ, ఎగుమతులు, ఉపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రతిష్ఠ మరింత ఇనుమడించేలా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. విమానాశ్రయం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా కనిపించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారుల మరమ్మతులు, సెంట్రల్ మీడియన్‌ల అభివృద్ధి, మొక్కల నాటకం, విద్యుత్ దీపాలంకరణ, డివైడర్ల అందీకరణ, స్వాగత తోరణాలు, గోడలపై ఆకర్షణీయ చిత్రలేఖనం, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, సందర్శకుల రాకపోకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి పర్యటనకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠకు అనుగుణంగా భోగాపురం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి గ్రామం, ప్రతి పట్టణం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని, భోగాపురం ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రతిష్ఠను మరింత పెంచే విధంగా అన్ని పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఇంజినీరింగ్ విభాగం ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొని శాఖల వారీగా చేపట్టాల్సిన పనులపై వివరాలు అందించారు.

# సత్యదేవుని దేవస్థానంలో హుండీల ఆదాయం లెక్కింపు

### 38 రోజులకు సుమారు రూ. 2.11 కోట్లు లభ్యం

అన్నవరం,(జి ఎస్ బి వార్త),జులై - 30. కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో గురువారం హుండీల ద్వారా భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు.గడచిన 38 రోజులకు గాను హుండీల ద్వారా 2 కోట్ల 10 లక్షల 95 వేల 376 రూపాయలు నగదు రూపేణా లబించింది. దీంతో పాటు 36.300 గ్రాముల బంగారం, 424 గ్రాముల వెండి, యుఎస్ఏ డాలర్స్ 210,మలేషియా రింగ్గిట్స్ 2, యుఏఇ ధీరామ్స్ 20,శ్రీలంక కరెన్సీ 260,డెన్ మార్క్ ఇటి క్రొనేర్స్ 100,సౌతాఫ్రికా రాండ్ 200,యూరో కరెన్సీ 55,కెనడా డాలర్స్ 75,, పోలాండ్ జాతీయ బ్యాంకు కరెన్సీ 1000, సెంట్రల్ బ్యాంకు ఒమన్ రియల్స్ 2,సెంట్రల్ బ్యాంకు ఒమన్ భైసా 300,ఉజ్ బెకిస్తాన్ కరెన్సీ 4000, సౌధీ సెంట్రల్ బ్యాంకు రియల్స్ 500, నేపాల్ కరెన్సీ 10,ఆస్ట్రేలియా డాలర్స్ 10 తదితర విదేశీ ద్రవ్యనిధి హుండీల ద్వారా సత్యదేవునికి ఆదాయంగా సమకూరింది. లెక్కింపు కార్యక్రమం దేవస్థానం ఈఓ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో జరుగగా దేవస్థానం పాలకమండలి సభ్యులు కామర్సు చిరంజీవి రావు పర్యవేక్షణ జరిపారు. కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ కమిషనర్ బాబూరావు, అసిస్టెంట్ కమిషనర్ మంజులా రెడ్డి , ఏఈఓలు, సూపరింటెండెంట్లు, సిబ్బంది,వ్రతపురోహితులు, నాయీబ్రాహ్మణులు,స్వామివారి సేవా బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయములో కాకినాడ జిల్లాస్థాయి టీడీపీ కార్యవర్గ సమావేశం




కాకినాడ సిటీ జూలై 30 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్ గారు,కర్రి పద్మశ్రీ హాజరయ్యారు. కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాథ్, చుండ్రు వెంకన్న చౌదరితో పాటు కార్యనిర్వాహక కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, ఆఫీస్ సెక్రటరీ, కార్యదర్శులు తదితర జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, నాయకుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల భవిష్యత్ కార్యాచరణపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి, వాటి అమలు తీరుపై సమావేశంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని, అమలవుతున్న డెవలప్‌మెంట్ మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలనే అంశంపై నాయకులు, కార్యకర్తలు తమ అమూల్యమైన ప్రజాభిప్రాయాలను, సూచనలను పంచుకున్నారు. ఈ పథకాలపై ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సమావేశంలో దిశానిర్దేశం చేసుకున్నారు. ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు మరియు కార్యకర్తలకు సంబంధించిన పలు కీలక అంశాలపై సమావేశంలో నాయకులు ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించారు. అనంతరం ఈ తీర్మానాలను జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ గారి ద్వారా పార్టీ అధిష్టానానికి పంపించారు. ముఖ్యంగా, క్షేత్రస్థాయిలో ప్రజల, కార్యకర్తల అభిప్రాయాలతో కూడిన ఈ తీర్మానాలను తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ పార్టీ ప్రెసిడెంట్ లోకేష్ గారి దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లనున్నారు.

## నేటినుంచి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం

### ట్రాన్స్ కో అధికారుల ప్రకటన

సామర్లకోట, జూలై 30, జి ఎస్ బి వార్త : ఏపీ ట్రాన్స్కో ప్రధానమైన 220 కేవీ సామర్లకోట సబ్‌స్టేషన్లో పిటిఆర్ ఆగ్మెంటేషన్ పనులలో భాగంగా ప్రస్తుతం ఉన్న 100 ఎంవిఐ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 160 ఎంవిఆర్ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి కమిషనింగ్ చేయు పనులు ఈనెల 31 నుండి సెప్టెంబర్ 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు ట్రాన్స కో ఇఇ లు రహమతుల్లా షేక్, పెద్దాపురం ఆపరేషన్ ఇఇ ప్రభాకర్, రామచంద్రపురం ఇఇ రాంబాబు లు తెలిపారు. గురువారం సాయంత్రం వారు ఒక ప్రకటనలో తెలుపుతూ ఈ పనుల నిర్వహణ సమయంలో సామర్లకోట, పెద్దాపురం,రామచంద్రపురం పరిసర ప్రాంతాలలో అవసరాన్ని బట్టి అప్పుడప్పుడూ విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులందరూ సహకరించి, అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కేంద్రం నిబద్ధత

### కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్



కాకినాడ సిటీ జూలై 30 జి ఎస్ బి వార్త : దేశంలోని సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ, మౌలిక సదుపాయాల పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువాల్ ఓరాం వెల్లడించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న నిధులు, నూతన ఐటిడిఏ ల ఏర్పాటుపై కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 275(1) గ్రాంట్లు, ప్రధాన్ మంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన, ధర్తి ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ , పీఎం-జన్‌మన్, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, గిరిజన జీవనోపాధి కార్యక్రమాల ద్వారా ఐటిడిఏ ప్రాంతాల అభివృద్ధికి సహకరిస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి వివిధ పథకాల కింద నిధులు విడుదల చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇటీవల నిర్వహించిన జాతీయ సదస్సులో ఐటిడిఏల సామర్థ్య పెంపు, సమగ్ర ప్రణాళిక, డేటా వ్యవస్థల బలోపేతం, ప్రజల భాగస్వామ్యం, శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొంది. ఐటిడిఏ ప్రాంతాల్లో రహదారులు, గృహాలు, తాగునీరు, విద్యుత్, మొబైల్ కనెక్టివిటీ వంటి మౌలిక వసతులు, ఏకలవ్య పాఠశాలలు, హాస్టళ్లు, ఆరోగ్య సేవలు, మాతా-శిశు సంక్షేమం, సికిల్ సెల్ అనీమియా నిర్మూలన, వ్యవసాయం, అటవీ ఉత్పత్తుల విలువ వృద్ధి, వన్ ధన్ వికాస్ కేంద్రాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి శిక్షణ వంటి కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కొత్త ఐటిడిఏల ఏర్పాటు, పునర్వ్యవస్థీకరణ లేదా విస్తరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రతిపాదనలు వస్తే నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని కేంద్ర మంత్రి తెలిపినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు.

## సినిమా థియేటర్ లో అగ్ని ప్రమాదం



అనపర్తి జులై 30 (జి ఎస్ బి వార్త ) నియోజకవర్గ కేంద్రం అనపర్తి సత్య గౌరీ సినిమా థియేటర్లో గురువారం షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి మంటలలో అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఘటనపై అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం థియేటర్ నందు ఏసి షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే హుటాహుటిన సిబ్బంది తో బయలుదేరి వెళ్లి మంటలను పూర్తిగా అర్పి వేయడం జరిగిందన్నారు.

## అన్నవరంలో "ఇంటింటికి తెలుగుదేశం"



అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై - 30 : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, వారి అభిప్రాయాలను నేరుగా తెలుసుకునే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం గురువారం శంఖవరం మండలంలోని అన్నవరం గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ ఆద్వర్యంలో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.గ్రామంలోని ప్రతీ ఇంటిని సందర్శించి పేద, మధ్యతరగతి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాల సంక్షేమానికి, బడుగు, బలహీన వర్గాల వారికి ప్రభుత్వం అందజేస్తున్న తోడ్పాటు, సూపర్-6 హామీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు ప్రోత్సాహక పథకాలు, సామాజిక భద్రతా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం,నూతన పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కొందరు తమ సమస్యలు, స్థానిక అవసరాలు, తమకు చెయ్యాల్సిన అభివృద్ధి పనులను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై బొమ్మిడి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, పేదల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది రాజాల చిట్టిబాబు, మడ్డు వీరబాబు, పలివెల సతీష్, మత్తల మరిడయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి ఆచుకీ తెలపండి



గోకవరం జూలై 30 జి ఎస్ బి వార్త : గోకవరం పోలీస్ స్టేషన్ పరిదిలోని దివి 27-07-2026 సాయంత్రం 7.30 గంటల సమయంలో, గోకవరం గ్రామం మరియు మండలం పరిధిలోని NH-516E జాతీయ రహదారిపై ధరణి ఫంక్షన్ హాల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సుమారు 50 సంవత్సరాల వయస్సు గల కింద ఫోటో లో ఉన్న గుర్తుతెలియని వ్యక్తి. మృతి చెందాడు.సదరు మృతదేహం రాజమండ్రి GGH లోని ఉంది మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా అతని బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే గోకవరం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ SI Gokavaram 9440904830 - CI KoruKonda 9440904829

PASSPORT MISSING
I THOLUM SATISH KUMAR,
S/o. THOLUM SURIBABU,
D.No-3-108, OPPOSITE DEVASTHANAM
GOSALA KOTHAPETA ANNAVARAM,
KAKINADA DIST. AP.
I have lost My ORIGINAL PASSPORT
BEARING No: R2783220 on
2-7-26. Missed at ANNAVARAM
by 11.30am. If anybody finds
it please Return to our Above Address
or Call to below Mobile number
+91 83281 81991

## కరప వారాహి అమ్మవారికి సారె



కరప (జిఎస్ బి వార్త) : కరప మండలం కోరిపల్లిలో కాశి వారాహి అమ్మవారి ఆలయానికి జిల్లాలో పలుచోట్ల నుండి సారెను తీసుకొస్తున్నారు. పెదపూడి మండలం గొల్లలామామిడాడ నుండి సుమారు 100 మంది భక్తులు సారె తీసుకొని రాగా, కరప మండలం గొడ్డెటిపాలెం, జెడ్ భావారం నుండి సారె తీసుకొచ్చి వందల సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధూర ప్రాంతాల నుండి భక్తులు నిత్యం కాశీ వారహి అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ ధర్మకర్త చిక్కాల దొరబాబు తెలిపారు. నేడు శుక్రవారం ద్రాక్షారామం నుండి వైశ్యాస్ సంఘం తరపున అమ్మవారికి సారి తీసుకొస్తున్నట్లు ఆలయ ధర్మకర్త దొరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సుబ్బన్న భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రత్నగిరిపై రెండవరోజు వైభవంగా "వరుణయాగం"

### ఋష్యశృంగ మహర్షికి ప్రత్యేక పూజలు
### పూజలలో పాల్గొన్న ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు



అన్నవరం, (జి ఎస్ బి వార్త),జులై - 30 : శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆద్వర్యంలో రత్నగిరిపై వరుణయాగం రెండవరోజు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా అతివృష్టి,అనావృష్టి నివారణార్థం బుధవారం నుండి ప్రారంభమైన వరుణయాగం,ఋష్యశృంగవునికి పూజలు దర్బారు మండపంలో ఘనంగా జరిగాయి. రెండవ రోజు పూజలలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు పాల్గొన్నారు.సత్యదేవునికి, ఋష్యశృంగ మహర్షి ప్రతిమకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను దేవస్థానం ప్రధానార్చకులు కోట సుబ్బయ్య,ఇంద్రగంటి నరసింహామూర్తి ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు.రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండుటకు లోకకళ్యాణార్థం మూడు రోజులపాటు వరుణ దేవుని అనుగ్రహం కొరకు యాగాలు,జపములు, పూజలు నిర్వహించారు. రెండవరోజున కూడా ఋష్యశృంగ మహర్షి ప్రతిమను పల్లకిలో ఆశీనులు గావించి, వేధమంత్రోచ్చరణ, మంగళ వాయిద్యాల నడుమ, ఈఓ,వైధిక కమిటీ, ఋత్విక బృందం, ఆలయ అధికారుల ఆద్వర్యంలో ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మార్లు ఊరేగించి దర్బారు మండపానికి తోడ్కొని వచ్చి గణపతి పూజలు, మండపారాధన,అగ్ని ప్రతిష్టాపనతో వరుణయాగం మహాక్రతువును నిర్వహించారు.వరుణ జపములు, వరుణ నామ పారాయణలు, విరాట్ పర్వమహా పారాయణ, ఋష్యశృంగ ఆవాహన తదితర వైదిక కార్యక్రములు వైభవంగా జరిగాయి.వీటితో పాటుగా కొండ దిగువన పంపా సరోవరం నందు నలుగురు ఋత్వికులు వివిధ ప్రత్యేక పూజలు,జపములు, మరియు విరాటపర్వం మహాపారాయణ కార్యక్రమం నిర్వహించారు. రెండవరోజు కరుణించిన వరుణుడు

సత్యదేవుని సన్నిధానంలో ఎప్పుడు వరుణయాగాలు నిర్వహించిన కచ్చితంగా వర్షాలు కురుస్తాయి. అది సత్యదేవుని మహిమాన్వితం. వరుణయాగం చేపట్టిన రెండవరోజున వాతావరణం చల్లగా మారి వర్షాలు కురవడంతో భక్తులు, గ్రామస్థులు ఈ యాగాన్ని ఎంతో విశేషంగా పేర్కొంటున్నారు.. వరుణయాగం నేటితో సమాప్తం

ఈ వరుణ పూజల కార్యక్రమము మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించి,ఆఖరి రోజైన శుక ఉదయం 11 గంటలకు దర్బారు మండపము నందు జరిగే వరుణయాగానికి పూర్ణాహుతి కార్యక్రమముతో సంపూర్ణమవుతుందని దేవస్థానం వైధిక కమిటీ మరియు ప్రధానార్చకులు కోట సుబ్రహ్మణ్య శర్మ తెలియజేసారు.



# 15 ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం..



**రాజమహేంద్రవరం, జులై 30** : స్థానిక 36వ డివిజన్‌లో దాదాపు 15 ఏళ్లుగా స్థానికులను వేధిస్తున్న రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. రూ.22 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36వ డివిజన్‌లోని స్నేహ అపార్ట్మెంట్ రోడ్డు, స్వతంత్ర ఆసుపత్రి వెనుక ప్రాంతం గత 15 సంవత్సరాలుగా వర్షాకాలంలో నీట మునిగే సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతమని తెలిపారు. ప్రతి వర్షానికి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం రూ.22 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడం సంతోషకర విషయమన్నారు. ఇప్పటికే ఈ డివిజన్‌లో రూ.56 లక్షల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, రూ.43 లక్షల పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, ఈరోజు రూ.22 లక్షల పనులు ప్రారంభించామని, మరో రూ.20 లక్షల విలువైన పనులు టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. అదనంగా రానున్న గోదావరి పుష్కరాల దృష్ట్యా డివిజన్ అభివృద్ధికి మరో రూ.4.80 కోట్లు మంజూరు అయ్యాయని, అవి కూడా త్వరలో ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. డివిజన్‌లో నీట మునిగే సమస్య ఎక్కువగా ఉన్న స్నేహ అపార్ట్మెంట్ రోడ్డు, అశోక్ కళ్యాణమంటపం రోడ్డు, చెరుకూరి కృష్ణ వీధి, కృష్ణారావు నగర్, కృష్ణారావుపేట ప్రాంతాల్లో దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఎన్నికలకు ముందే కొన్ని ప్రాంతాల్లో పనులు పూర్తి చేశామని, మిగిలిన ప్రాంతాల్లో కూడా వరుసగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమం ద్వారా ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యుత్ సరఫరా సమస్యలు, ఆసుపత్రి వెనుక ప్రాంతంలో రోగులు, వారి బంధువుల రాకపోకల వల్ల స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ఈ అంశంపై ఆసుపత్రి యాజమాన్యంతో ఇప్పటికే చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించామని, విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలను కూడా నాలుగు రోజుల్లో పరిష్కరించే బాధ్యత తీసుకున్నామని హామీ ఇచ్చారు. చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య వరకు ప్రతి అంశాన్ని పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించేందుకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జనసేన, బీజేపీతో కలిసి ఇంటింటికీ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ సహకారం, ఆశీస్సులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని ఆర్థిక సవాళ్ల మధ్య కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు కూడా వాటిని సానుకూలంగా స్వీకరిస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆగస్టు నెలలో కొత్త పెన్షన్ల మంజూరుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని శుభవార్త తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ దరఖాస్తులు, అవసరమైన పత్రాలను సంబంధిత సచివాలయాల్లో ముందుగానే సమర్పించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న వెంటనే అర్హులైన వారికి పెన్షన్లు సులభంగా మంజూరు అయ్యేలా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. అనంతరం స్థానికులతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.